AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 185 | శనివారం 2, మార్చి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## త్వరలోనే ఆ రెండు కమిషన్లు

రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే ఈ రెండు కమిషన్లకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ప్రకటించనున్నది.

2లో





# మాపై కోపం ఉంటే తీర్చుకోండి..

## రాష్ట్రం, రైతులపై పగ వద్దు

2లో

- మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉంది
- ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు
- కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి
- నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజీలు
- లీకేజీలను తాము రాజకీయం చేయలేదు
- చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు
- కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్నారు
- మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.



# ఇక షెడ్డుకు పోవాల్సిందే..

## బీఆర్ఎస్ నేతలకు ఉత్తమ్ సెటైర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

"చలో మేడిగడ్డ" బయలుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్ లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలిపోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే" అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తాం..

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ముదిగొండ మండల సీతారాంపురం సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... తనను ఈ స్థాయిలో ఉంచింది మధిర నియోజకవర్గ ప్రజలే అని.. సీతారపురం గ్రామస్థులు చల్లగా ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. పనుల విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పని సరి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఆరు గ్యారెంటీలు తప్పక అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో పేదలకు 2 వందల యూనిట్లు విద్యుత్, 5 వందలకే గ్యాస్, మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం కలిపిస్తున్నామన్నారు. పేదల కోసం రూ. 10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరం తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా కంకణ బద్ధులై పనిచేస్తున్నామన్నారు. ఉద్యోగుల ను గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తిరిగి ఆదుకుంటుందని తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై బాధ్యతారహిత్యమైన వ్యాఖ్యలు : తమ్మినేని

వార్త 2లో



## ఎంపీలపై డిజిటల్ మానిటరింగ్ కుదరదు: సుప్రీంకోర్టు

వార్త 2లో

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ : మోదీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ చెబుతూ భారత్ ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. గత క్వార్టర్‌లో భారత్ ఏకంగా 8.4 శాతం వృద్ధి సాధించిందని తాజా గణాంకాలను ఉటంకిస్తూ ప్రధాని పేర్కొన్నారు. జార్కండ్‌లోని ధన్‌బాద్‌లో శుక్రవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యాల దిశగా వేగవంతమైన వృద్ధిని సాధిస్తూ భారత్ దూసుకువెళుతోందన్నారు. గత పదేండ్లుగా జార్కండ్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, గిరిజనులు, పేదలు, యువత, మహిళల సాధికారత కోసం పనిచేస్తున్నామని వివరించారు. 2047 నాటికి భారత్‌ను వికసిత్ భారత్‌గా మలిచేందుకు పాటుపడుతున్నామని చెప్పారు. వికసిత్ భారత్ సాధనకు జార్కండ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తయారుచేయడం కూడా కీలకమని అన్నారు. జార్కండ్ పురోభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.



# ఆ హెచ్చరికను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది : కోదండరాం

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు కోదండరాం తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇంజినీర్లతో సంబంధం లేకుండా కేసీఆర్ డిజైన్లను మార్చారని విమర్శించారు. తరచూ డిజైన్లు మార్చుకుంటూ పోయారని మండిపడ్డారు. మార్చిన డిజైన్లకు అనుమతులు కూడా తీసుకోలేదని అన్నారు. బ్యారేజీ నిర్మాణానికి మేడిగడ్డ సరైంది కాదని కేంద్ర జల సంఘం చెప్పిందని.. ఆ హెచ్చరికను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. పంప్ హౌస్ లు మునుగుతాయని హెచ్చరించినా పట్టించుకోవడం లేదని చెప్పారు. డీపీఆర్‌ను ఆమోదించకుండానే పనులు ప్రారంభించారని అన్నారు. ఫామ్ హౌస్ కు ప్రయోజనాల కోసమే కేసీఆర్ ఇలాంటి పనులు చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, అవినీతి, కాగ్ ఇచ్చిన నివేదికలపై మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలన లాంటి దుర్మార్గపు పాలనను ఎప్పుడూ చూడలేదని, భవిష్యత్తులో కూడా చూడలేమని కోదండరామ్ అన్నారు. బంగారు తెలంగాణను సంక్షోభంలోకి నెట్టేశారని మండిపడ్డారు. కాళేశ్వరం విషయంలో దొంగే దొంగ అన్నట్టుగా బీఆర్ఎస్ వైఖరి ఉందని చెప్పారు.

# తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

## విద్యార్థులకు కీలక అలర్ట్..

## ఒక్క నిమిషం ఆలస్యం ఎత్తివేసిన ఇంటర్ బోర్డు..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను తొలగించింది. 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు ఐదు నిమిషాలు గ్రేస్ టైమ్ ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పరీక్ష ప్రారంభమయ్యాక నిమిషం లేట్ అయినా విద్యార్థులు పరీక్ష రాయడానికి అధికారులు అనుమతించలేదు. తాజా నిర్ణయంతో విద్యార్థులకు కాస్త వెసులుబాటు కలిగినట్లైంది. కాగా.. పరీక్ష రాసేందుకు నిమిషం ఆలస్యంగా రావడంతో ఓ విద్యార్థిని అధికారులు లోపలికి అనుమతించలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలుడు సూసైడ్ చేసుకున్నాడు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తం అయినట్లు తెలుస్తోంది. అందుకే ఒక్క నిమిషం నిబంధనను ఎత్తివేసినట్లు సమాచారం. అయితే.. విద్యార్థులు మాత్రం అలసత్వం ప్రదర్శించవద్దని, సమయానికే పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



# బీజేపీ గూటికి మరో ఎంపీ

## జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీ తీర్థం

## జహీరాబాద్ టికెట్ ఇచ్చేందుకు బీజేపీ హైకమాండ్ అంగీకారం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ఎంపీలు గులాబీ దళాన్ని వీడి పక్క పార్టీల్లో చేరారు. ఇప్పుడు మరో ఎంపీ కూడా బీజేపీలో చేరారు. జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీతీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలో బీజేపీ తెలంగాణ ఇంచార్జి తరుణ్ చుగ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు జహీరాబాద్ టికెట్ ఇచ్చేందుకు బీజేపీ హైకమాండ్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన బీజేపీ గూటికి చేరారు. ఇప్పటికే ఆయన బీఆర్ఎస్ పార్టీకి బీబీ పాటిల్ రాజీనామా చేశారు. బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు లేఖను పంపించారు. జహీరాబాద్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలని తన లేఖలో పేర్కొన్నారు బీబీ పాటిల్.



# మాపై కోపం ఉంటే తీర్చుకోండి.. రాష్ట్రం, రైతులపై పగ వద్దు

మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉంది

ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు

కాంగ్రెస్ హయాం లో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి

నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు

లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు

చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు

కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్నారు

మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



### కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాం లో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయ డం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డివి బాధ్యతారహిత్యమైన వ్యాఖ్యలు : తమ్మినేని

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన కేరళ పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు బాధ్యతారహిత్యమని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కేరళ ముఖ్యమంత్రి విజయన్ హైదరాబాదు వచ్చిన సందర్భంగా ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవడాన్ని, కేంద్ర బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన సభలో కేసీఆర్ ఆహ్వానం మేరకు పాల్గొనడాన్ని రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిపరుడని, ఆయనను కలిసి విజయన్ కూడా అవినీతిపరుడని, అందుకే కేసీఆర్‌ను కలిసారని నోరు పారేసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మరొక రాష్ట్రానికి వెళ్ళినప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం సంప్రదాయమన్న విషయం రేవంత్‌రెడ్డికి తెలియదా? అంతేకాదు, కేంద్ర ప్రభుత్వ విధానాల మీద పోరాడే క్రమంలో కేసీఆర్ ఆహ్వానం మేరకు వచ్చి సభలో పాల్గొని విజయన్ ఏమి మాట్లాడారో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరచిపోవడం ఆశ్చర్యకరమని తమ్మినేని అన్నారు. దేశ రాజకీయాల్లో ప్రస్తుతం సీపీఐ(ఎం) పాత్ర ఏమిటో కూడా మరచిపోయి, బాధ్యత మరచి, తప్పుడు ఆరోపణలు చేసారు. అభివృద్ధి సూచికల్లో దేశానికే కేరళ ఆదర్శం. కరోనాను ఎదుర్కోవడంలో, ప్రజలను ఆదుకోవడంలో ఐక్యరాజ్య సమితి అభినందనలను అందుకున్న రాష్ట్ర ప్రభుత్వం అది. విద్య, వైద్యం, అధికార వికేంద్రీకరణ, ప్రజాసంక్షేమం, ప్రజా పంపిణీ వ్యవస్థ, సహకార రంగం అభివృద్ధిలోనూ, మహిళలకు, సామాజికంగా వెనకబడిన తరగతులకు భద్రత కల్పించడంలోనూ కేరళ అగ్రస్థానంలో ఉన్నది. ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందున్నది. రాష్ట్రాల హక్కుల కోసం, అధికారాల కోసం కేంద్రంతో పోరాటంలో కీలక పాత్ర పోషిస్తున్నది. లౌకిక విలువల పరిరక్షణ కోసం, బీజేపీ–ఆర్ఎస్ఎస్‌ల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తున్నది. ఇవి తట్టుకోలేకనే మోడీ ప్రభుత్వం కక్షతో కేరళ ముఖ్యమంత్రి విజయన్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నది. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ వాస్తవాలను విస్మరించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడిన తీరు అభ్యంతరకరమని ఆయన అన్నారు.

## ఎంపీలపై డిజిటల్ మానిటరింగ్ కుదరదు: సుప్రీంకోర్టు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్‌కు ఎంపికైన నేతలను డిజిటల్‌గా మానిటర్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను ఇవాళ సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. మెరుగైన పాలనను అందించేందుకు డిజిటల్ మానిటరింగ్ చేయాలని సురిందర్ నాథ్ కుంద్రా పిటీషన్ దాఖలు చేశారు. సీజే డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును వాదించింది. ఆ బెంచ్‌లో జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలు ఉన్నారు. చట్టసభప్రతినిధులకు చిప్‌లు పెట్టి మానిటర్ చేయాలన్న ఆదేశాలను కోర్టు ఎలా ఇవ్వగలుగుతుందని ధర్మాసనం తెలిపింది. ఎంపీలకు కూడా రైట్ టు ప్రైవసీ వర్తిస్తుందని కోర్టు చెప్పింది. ఎంపీల కాళ్లకు, చేతులకు చిప్‌లను పెట్టి వాళ్లను మానిటర్ చేయలేమని, నేరస్థులకు మాత్రమే అలా జరుగుతుందని, నేతలను డిజిటల్‌గా నిఘా పెట్టడం కుదరదని, ఎందుకంటే వాళ్లకు ప్రైవసీ హక్కు ఉంటుందని ధర్మాసనం తెలిపింది.

## గృహజ్యోతితో జీరో బిల్లులు...ఎడిఇలు రవికుమార్, రవీందర్ రెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్తు వినియోగదారులు అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వినియోగదారులకు మార్చి ఒకటి నుండి జీరో బిల్లులు ఇవ్వడం జరుగుతున్నదని మిర్యాలగూడ సబ్ డివిజన్ ఎడిఈలు కోడిరెక్క రవికుమార్, రవీందర్ రెడ్డి%ఎ%విలేఖరులతో మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి గృహజ్యోతి రాని వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు వివరాలు ఆధార్ కార్డు వివరాలు అన్ని మండలాల ఎంపీడీవో ఆఫీస్, మున్సిపాలిటీ ఆఫీసులో సరిచూసుకొని తరువాత మిర్యాలగూడ ఈఆర్ఓ డివిజన్ ఆఫీసు నందు వారి యొక్క ఇంటి కరెంట్ బిల్లు, మండల పరిషత్ ఆఫీసు నుండి పొందిన కంప్యూటర్ రసీదు కరెంట్ ఆఫీసులో చూయించి గృహ జ్యోతి పథకం కింద నమోదు చేయించుకోవాలన్నారు.. జీరో యూనిట్ బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ఎంపీడీవో ఆఫీసులో పోర్టల్ లాగిన్ అవుతున్నాయన్నారు. ఇంటి సర్వీస్ నెంబరు రేషన్ కార్డు నెంబరు ఆధార్ కార్డు నెంబరు మొబైల్ నెంబరు మరియొకసారి నమోదు చేయించుకుంటే ప్రతి వినియోగదారుడుకి జీరో బిల్ వస్తున్నది అర్హులైన వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు. సమావేశంలో ఎఈ లు వెంకటేశ్వర్లు, అమర్ సింగ్, వెంకటరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాసలైన్మెన్ సోమాచారి, మురళిమోహన్ పాల్గొన్నారు.

### ఆర్టీసీ ఉద్యగులకు పే స్కేల్ కొరుతూ నల్లబ్యాడ్జిలతో ఆందోళన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నల్లగొండ రీజియన్ చైర్మన్ కడియం రమేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డిపో, నల్లగొండ రీజియన్ వ్యాప్తంగా అపాయింట్ డే పేస్కేల్ విషయమై శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే భాగంలో బ్యాడ్జిలు ధరించి కార్యక్రమం చేశారు. ఫిబ్రవరి 10న రేవంత్ రెడ్డి బాండ్ బకాయిల నిమిత్తమై 280 కోట్లు మంజూరు చేశారని పత్రికల ద్వారా తెలిసినది కానీ ఇంతవరకు ఆ బాండ్ బకాయిలు ఉద్యోగులకు చెల్లించలేదు బాండ్లు ఆఫీసులో ఇవ్వాలని నోటీస్ బోర్డ్ ద్వారా తెలియపరుస్తున్నారు. కొన్ని రీజన్లో మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఉద్యోగులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి రీజియన్ ఉద్యోగి శాంతియుత వాతావరణంలో ఇటువంటి కార్యక్రమాలు చేసి మన కోర్కెలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా కృషి చేయాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉద్యోగులు ఎంతో ప్రయాసపడి సంస్థను అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారు. ఈ పరిస్థితులన్నిటిని గమనించి ప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలపట్ల సానుకూలంగా స్పందించాలని ఆశిస్తూ కార్యక్రమంలో ఉద్యోగులు ఏడిసి చలసాని నాగేశ్వరరావు, టిఐ బ్రిటిష్ రెడ్డి, సేఫ్టీ వార్డెన్ టిఎస్ రెడ్డి,డ్రైవర్లు కేవై రెడ్డి, జనార్ధన్, తిప్పర్తిరెడ్డి, కేయన్ రావు, చిల్లేపల్లి రెడ్డికండక్టర్లు పారిజాత, సైదమ్మ, స్రవంతి, కనకయ్య, నకిరేకల్ సైదులు, చిల్లేపల్లి సోమయ్య, పేరం రోశయ్య, కడియం రమేష్, గ్యారేజీ ఉద్యోగులు పల్లె సుదర్శన్, గణేష్ పాల్గొన్నారు.



## అనుమతి ఒక చోట.. నిర్వహణ మరో-చోట


### అడవులను నాశనం చేస్తున్న వ్యాపారులు

### మామూళ్ల మత్తులో అధికారులు!

### బొగ్గు లారులకు ఎస్కార్ట్ ఇచ్చి మరి తరలిస్తున్న అధికారులు

### అంతా తెలిసినా దృష్టి సారించని డీఎఫఓ





**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మాడుగుల పల్లి మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా బొగ్గు బట్టీలు నిర్వహిస్తున్నా అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అందాల్సిన మామూళ్లు సకాలంలో అందు తుండటంతో ఏమి జరిగినా మనకెందుకులే అనే ధోరణిలో వారు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం వ్యక్తం అవుతున్నాయి. బొగ్గు ఫ్యాక్టరీల నిర్వాహణకు అనుమతి ఒక్కచోట పొంది మరో చోట నిర్వహిస్తున్నా అధికారులు పల్లెత్తుమాట మాట్లాడం లేదు. ప్రధానంగా పాలేరు వాగు సమీపం లో బొగ్గు బట్టీలు నిర్వహిస్తే బొగ్గులు తయారు చేయడానికి వినియోగించాల్సిన చీకీ (సర్కారి తుమ్మ) స్థానంలో అక్కడ దొరికే మంచి చెట్లను అడ్డంగా నరికి బొగ్గు తయారీకి వినియోగించే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా ఈరోజు చర్యలు తీసుకోవాల్సిన అధికారులే బొగ్గు లారీలకు ఎస్కార్డు లాగా ముందుండి లారీలను తరలించడం అంతరార్థమేంటో తెలియాలి. మాడుగులపల్లి మండలంలో కల్వేల పాలెం వద్ద ఒక లారీ లోడు ఆగామోదుకూరు వద్ద మరొక లారీ లోడు చేసుకొని వస్తున్నటువంటి లారీలకు అటవీ అధికారులు కారులో వచ్చి వాటికి ముందు ఉండి రావడం స్థానికులను కలవరపెడుతోంది పలుమార్లు ఈ బొగ్గుబట్టీలపై ఫిర్యాదులు చేసిన కాలుష్య నివారణలో నియమాలు పాటించకపోవడం మానవాళికి ఉపయోగపడే వృక్షాలను కడతేరుస్తున్నారని అటవీ అధికారులకు పరిసర గ్రామాల ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినలేదు కానీ దళారులకు ముందు ఉండి వారికి సహకరిస్తున్నారని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మానవాళి హాని కలిగించే బొగ్గుబట్టి వ్యాపారులకు సహకరించడం సరైనటువంటి పద్ధతి కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం.. త్వరలోనే ఆ రెండు కమిషన్లు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే ఈ రెండు కమిషన్లకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ప్రకటించనున్నది. శుక్రవారం నాడు పౌర సమాజం ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... మన విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధర్నా చౌక్‌ను తెరిచామని అన్నారు. ప్రజా భవన్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించామన్నారు. 25 ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలను ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయనున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కుల, మత వివక్షను పూర్తిగా తొలగించాలన్నదే వీటి ఉద్దేశమని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయబోతున్నామని అన్నారు. పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

**రైతు భరోసాపై చర్చలు**

గత కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అందరి సూచనలు , సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలని యోచిస్తున్నామని వివరించారు. రైతు భరోసా అనేది పెట్టుబడి సాయమని.. భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని అన్నారు. నిస్సహాయులకు, నిజమైన లబ్ధిదారులకు అవసరమైతే చెప్పినదానికంటే ఎక్కువ సహాయం చేయొచ్చని వివరించారు. ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు గిరిజన సంఘాల నేతలను ఆహ్వానించాలి

### ఎం సి పి ఐ(యు) పార్టీ మండల కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్.

**అక్షిత న్యూస్ రాయపర్తి**



పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించే సేవాలాల్ మహారాజ్ 285వ అధికారిక జయంతి వేడుకలకు నియోజకవర్గంలో ఉన్నటువంటి గిరిజన సంఘాల మండల బాధ్యులను ప్రతి ఒక్కరికని ఆహ్వానించాలని ఎం సి పి ఐ (యు) పార్టీ గిరిజన నేత గుగులోతు అరుణ్ నాయక్ అన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని కార్యక్రమంలో అన్ని సంఘాల బంజారా నాయకులను భాగస్వాములను చేయాలని ఆయన కోరారు కోరారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం

**అక్షిత న్యూస్ రాయపర్తి**


రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికీ ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు.

రాయపర్తి మండలంలోని సన్నూరు జయరాం తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేజావత్ సంతోష్ నాయక్ కుమారుడు ప్రభాస్ (18) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు.అనంతరం బాధితుడి కుటుంబ సభ్యులతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునిమెరుగైన వైద్య సేవల నిమిత్తం తక్షణసాయంగా 21,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



# తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మహాధర్నా...

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి...









**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని 26 గ్రామాలలో ఉన్న ఇండ్లు లేని నిరుపేదలకు గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 174 సర్వే నెంబరు గల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఇండ్లు నిరుపేదలకు 150 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సీపీఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా నుండి వందలాది మంది పేదల తో తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహిచి తాసిల్దార్ కార్యాలయం ముందు సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం భూ కబ్జా దారుల నుండి స్వాధీనం చేసుకున్న 174 సర్వే నెంబర్ లో గల 8 ఎకరాల 16 భూమిని నిరుపేదలకు పంచాలని ఆయన కోరారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ గూడు కోసం కొట్లాడే దుస్థితిలో భారతదేశం ఉన్నదంటే ఈ దేశాన్ని పాలిస్తున్న పాలకులు సిగ్గుపడాలన్నారు. రోజు రోజుకు కుటుంబాలు పెరుగుతున్న ఇళ్లస్థలాలు లేక అద్దె కొంపలలో నివాసాలు ఉంటూ జీవితం సాగిస్తున్నారని వారు అన్నారు. గతంలో పలుమార్లు ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు పెట్టిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో ఇళ్లస్థలాలు కనుక ఉన్న ప్రభుత్వ భూములను అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాలు చేస్తున్న ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తుందన్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి పేద ప్రజలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగాళ్ల అశోక్, భైరవగోని బలరాం, తాడూరి వెంకటమ్మ, పర్వతం నరసింహులు, అన్నెబోయిన రాజు, కంత్రి ఐలయ్య, పొన్నాల రాజవ్వ, భాశెట్టి శోభా, బుచ్చమ్మ, ఈదమ్మ, కడగంచి బాలరాజు, చింతల కర్ణాకర్, గంధమల్ల మనీ, నరేష్, గంధ మల్ల నవనీత, భాగ్య , కడకంచి మల్లయ్య, పత్తి వెంకటయ్య, రవి, బాబు, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులె ఉపాధ్యాయులగా....



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించరు. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులు అందరూ తమ అనుభవాలను , అనుభూతులను పంచుకున్నారు.విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచి స్థానాల్లో స్థిరపడాలని ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ ఆకాంక్షించారు.స్వపరిపాలన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా దీపిక, డిఈఓ గా లాస్య, ఎంఈఓ గా వర్షిత్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా యశ్వంత్, ఉపాధ్యాయులుగా రుచిత, సహస్ర ,భావన, సంజన ,ప్రణవి ,వైశాలి, రాధిక, వర్షిత్, సాకేత్, శ్రీనాథ్, మణికంఠ ,నితీష్ ,అఖిల్, ప్రణయ్, సాకేత్ ,మణిదీప్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బి. సీతారాములు, కే శ్రీనివాస్, జి శ్రీకాంత్ , పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు నిలయం కాంగ్రెస్ ప్రభుత్వం....

## మూడు నెలల లోపే నాలుగు పథకాలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం.... కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి విద్యనాథ్...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇచ్చిన మాట నిలబెట్టుకొని సంక్షేమ పథకాలు అమలు చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, మాసపేట రవీందర్ రెడ్డి, బందారపు క్రాంతి కుమార్, దిడిగా రమేష్ లు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ పాల్గొనగా, వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతోగెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించింది అని అన్నారు. ఎన్నికలలో ఆరు గ్యారెంటీ పథకాల గురించి చెప్పి అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే నాలుగు పథకాలు అమలు చేసి మరో రెండు పథకాలు శ్రీకారం చుట్టపోతుందన్నారు .గత ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక, డీఎస్సీ లేక, చదువుకున్న చాలామంది ఉద్యోగులు రాక ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇలా ఉంటుందని నిరూపించుకుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంతోషాలు నింపే పథకాలు వస్తాయని, అమలు అవుతాయని తెలియజేశారు.ఈ సందర్భంగా నల్ల మహేందర్, సద్ది నరసింహారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో లక్షలాది ఎకరాలు వరి నాటు వేసి పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. రైతాంగం పెట్టుబడి పెట్టి తీరని ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ ఎడమ కాలువ కు నీటి విడుదల చేసి సాగర్ ఆయకట్టు, అట్లాగే లిఫ్టు ఆయకట్టు కింద ఉన్నటువంటి చెరువుల కుంటలు నింపాలని చెప్పి గ్రామాలలో కనీసం త్రాగునీరు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే నీటిని విడుదల చేసి పంటలను మరియు త్రాగునీటిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మెదరమెట్ల వెంకటేష్ రావు డిమాండ్ చేశారు. వెలిదండ కోనయ్య గూడెం గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల రైతు సంఘం కార్యదర్శి యానాల సోమయ్య, అమ్మిడి బిక్షమయ్య, వీరయ్య,భాషా, గుండెపురి సైదులు, పుట్టల లక్ష్మయ్య, దుర్గయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సనా ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు









**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సెమినార్ లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారు సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా వికసిత్ భారత్ 2023 నుండి 2047 వరకు నిర్వహించు ప్రోగ్రాంలో భాగంగా బెంగళూరు పరోవా డ్రోన్ టెక్నాలజీ వ్యవస్థాపకుడు రోహిత్ దాచర్ల వారు రిపోర్స్ పర్సన్ సెమినార్ నిర్వహించిన ఈ సెమినార్ ప్రోగ్రాం కు కోదాడ పట్టణంలోని వివిధ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సైన్స్ సెమినార్ను విజయవంతం చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమానికి సన ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నజీరుద్దీన్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ఎస్ నాగప్రసాద్ వివిధ డిపార్ట్మెంట్ల హెచ్ ఓ డి లు కళాశాలల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థు లు హాజరై ఈ సెమినార్ను విజయవంతం చేశారు.


# విద్యార్థుల్లో ఎలక్షన్ జోష్..

## - అందోలు పాఠశాలలో ఆకట్టుకున్న మాక్ పోలింగ్

## - విద్యార్థులే ఎన్నికల అధికారులు...ఓటర్లుగా..







**అందోలు, అక్షిత ప్రతినిధి :**

ఓటర్లు, అభ్యర్థులుగా, ఎన్నికల అధికారులుగా విద్యార్థులు వ్యవహరించి మాక్ పోలింగ్ సందర్భంగా అందోలు బాలుర పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతావరణం నెలకొంది. గురువారం ఎన్నికల కమీషన్, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం అందోలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులచే శుక్రవారం మాక్ పోలింగ్ ను నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 6 వతరగతి నుండి 10 వతరగతి వరకు విద్యార్థులు మాక్ పోలింగ్ లో ఆసక్తిగా పాల్గొన్నారు. ఎన్నికల అభ్యర్థిగా, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా, పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. పోలింగ్ బూత్‌లో ఓటర్లుగా విద్యార్థులు ఆధార్ కార్డు చూపించి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా భాద్యతలను నిర్వహించే పోలీసు అధికారులుగా విద్యార్థులు నిర్వహించిన పాత్ర అందరిని ఆకట్టుకుంది. విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.దేవిదాస్ తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహణ గురించి విద్యార్థులకు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గీతాకుమారి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రమేశ్, ఎ.మాణయ్య, అబ్దుల్ అజీమ్, సరిత, కొండల్, నవీన, వి.బి శ్రీనివాస్,వి.సాయిలు, శ్రీదేవిలు పాల్గొన్నారు.

# సిఐటియులో చేరిన అంగన్వాడీలు.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి ఈరోజు గరిడేపల్లి లో అంగన్వాడి వర్కర్స్ ఆయాలు చేరడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ గత పాలకులు ఆలోచించిన ఆర్థిక విధానాల మూలాన ఐసిడిసి మొత్తం నిర్వీర్యమైందని యాకూబ్ అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్లను ఆయాలని గత పాలకులు సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యాన్ని గురి చేశారని అన్నారు. కార్మిక పక్షాన పోరాడుతుందని మరి సమస్యలే ప్రధాన ధ్యేయంగా పోరాటం చేస్తామన్నారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం ప్రతి టీచర్ కి బిల్లులు వెంటనే చెల్లించాలని రాజకీయ ఒత్తిడీలు నిలిపివేయాలని సిఐటియూ లో చేరినందుకు వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరిత, శ్రీలక్ష్మి, పుష్ప, గురవమ్మ, అశ్విని వెంకటమ్మ, భవాని, నాగమణి, రాణి, సుశీల తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తా...హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్





**హస్తినాపురం, అక్షిత ప్రతినిధి :**

హస్తినాపురం డివిజన్ పరిధిలోని కాలనీలో నెలకొన్న సమస్యలనుపరిష్కరించనున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్ 2 కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాయితి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో పది లక్షలచే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు కార్పొరేటర్ కు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే సంబంధిత అధికారులను వివరించి సమస్యనుపరిష్కరించనున్నట్లు తెలిపారు.హస్తినాపురం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణల పై జాతీయ సదస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండలో "ఫిన్ టెక్ ది ఇంక్లూజివ్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్" అనే అంశంపై వాణిజ్య శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత పై పాఠ్యాంశాలు రూపొందించి నేర్పడం ద్వారా భవిష్యత్ తరాలు ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా మరియు సులభంగా ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నారుఈ సందర్భంగా జాతీయ సదస్సు సంచికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కళాశాల కోసము సుమారు పది లక్షల విలువ గల స్టూడెంట్ డెస్కులను అందజేయనున్నట్టు తెలిపారు. ఏఐసిసి సభ్యులు ,పీసీసీ కార్యదర్శి బొ ద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధికి నిత్యం అందుబాటులో ఉంటానని కేడిసికి ఏ ం గ్రేడ్ రావడానికి పూర్వ విధ్యార్థుల క్రుషి ఉందని ఈ కాళాశాలకు కావలసిన అభివ్రుద్ధి ,మౌళిక వసతుల కొరకు మన శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి క్రుషి చేస్తాడని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సదస్సు ప్రారంభ సమావేశంలో విశ్రాంత అధ్యాపకులు సోమిరెడ్డి , భాస్కర రావు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మల్లయ్య డాక్టర్ రమేష్, వాణి జ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వినోదర్ రావు, సదస్సు నిర్వాహకులు లింగారెడ్డి, పావని, సుజాత, ఝాన్సీ రాణి, రాజీరు, నవీన్, స్వర్ణలత ,సునీత రాణి , బాల చందర్ విద్యార్థులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# నారీశక్తి



మాటలు కోటలు దాటినా, ఆచరణ అడుగు కూడా పడకపోతే ఏమవుతుందనడానికి అత్యున్నత న్యాయస్థానంలో కేంద్ర ప్రభుత్వం ఎదుర్కొన్న పరిస్థితే నిదర్శనం. ప్రధానితో సహా కేంద్ర మంత్రులు పదేపదే చెప్పిన మాటలనే ఉదహరిస్తూ న్యాయమూర్తులు నిలదీస్తుంటే ఏం జవాబు చెప్పాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వ న్యాయవాదులు పడిపోయారు. లింగ వివక్ష కేంద్రంగా దాఖలైన ఒక కేసు విచారణ సందర్భంగా ఈ పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి ఏర్పడింది. కోస్ట్ గార్డ్ (తీర రక్షక దళం)లో మహిళా అధికారులు శాశ్వత నియమాకాల్లో ఎదుర్కుంటున్న వివక్షను ఎత్తిచూపుతూ దాఖలైన ఒక పిటిషన్ విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వానికి తలంటింది. '21వ శతాబ్దంలో ఉన్నాం%ా%ఇంకా పాతరాతి యుగపు ఆలోచనలేనా?' అంటూ నిలదీసింది. ఏళ్ల తరబడి షార్ట్ సర్వీస్ కమిషన్‌లో సేవలందించిన తనతో పాటు అర్హులైన ఇతర మహిళా అధికారులతో శాశ్వత కమిషన్ ఏర్పాటు చేసి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసేలా ఆదేశించాలంటూ ఒక అధికారిణి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం స్పందించిన తీరు హర్షణీయం. షార్ట్ సర్వీసు కమిషన్‌కు ఎంపికైన అభ్యర్థులు నిర్దేశించిన కాలపరిమితి మేరకు పని చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత కూడా విధుల్లో కొనసాగాలని భావించిన వారు దరఖాస్తు చేసుకుంటే, శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేసి, వారి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తారు. ఇండియన్ ఆర్మీలో 1965 ఫిబ్రవరిలో మొట్టమొదటిసారిగా ఈ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారు. అయితే, ఇది పురుషులకు మాత్రమే పరిమితం. మహిళలను త్రివిధ దళాల్లోకి అనుమతించే వారే కారు. అయితే, 2020లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఆ పరిస్థితి మారింది. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీలలోని సాయుధ దళాల్లోకి సైతం మహిళలకు తలుపులు తెరుచుకున్నాయి. కానీ, 1977లో ఏర్పాటైన కోస్ట్‌గార్డ్ మాత్రం వివక్షాపూరిత ధోరణినే ఇంకా కొనసాగించడం, దానికి కేంద్ర ప్రభుత్వ పెద్దలు తలలాడించడం దారుణం!

మహిళ అన్న కారణంతో తనకు సమాన అవకాశాలు తిరస్కరించారంటూ దాఖలైన ఈ పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ కోస్ట్‌గార్డ్‌లో నెలకొన్న పరిస్థితికి విస్తుపోయింది. 'నారీ శక్తి అంటూ పెద్ద పెద్ద మాటలు చెబుతారు కదా! ఇప్పుడు సమయం వచ్చింది. చేసి చూపండి. మీరు నడి సముద్రంలో చిక్కుకున్నారు. మీకు మరో మార్గం లేదు. మహిళలకు వారి వాటా ఇవ్వాల్సిందే. ఈ మేరకు విధానం రూపొందించండి' అని నిర్దేశించింది. ఈ సూచన చేసిన వారం రోజుల తరువాత జరిగిన మలి విచారణలోనూ కేంద్ర ప్రభుత్వ విధానంలో ఇసుమంత మార్పు కూడా రాకపోవడం మహిళల పట్ల వారి దృష్టి కోణానికి నిదర్శనం. కేంద్రం తరపున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకట రమణి 'త్రివిధ దళాలతో పోలిస్తే కోస్ట్‌గార్డ్‌లో పనిపరిస్థితులు భిన్నంగా ఉంటాయని చెప్పడంతో '2024లో అటువంటి వాదనలు పనిచేయవు. మీరు చేయ లేకపోతే మేమే చేస్తాం.' అని ధర్మాసనం హెచ్చరించింది. ఒక దశలో ఇప్పటికే పది శాతం శాశ్వత ఉద్యోగాలు ఇస్తున్నామని ప్రభుత్వం తరపు నుండి చెప్పడంతో '10 శాతమే ఎందుకు? పురుషులతో పోలిస్తే మహిళలు తక్కువని భావిస్తున్నారా?.' అని నిలదీసింది. మార్చి ఒకటవ తేదీన ఈ కేసులో తదుపరి విచారణ జరగనుంది. కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఏ మేరకు మార్పు వస్తుందో చూడాలి!నిజానికి, పుట్టినప్పటి నుండి మరణించే వరకు మహిళలకు ఎన్నో కట్టుబాట్లు పెట్టిన సమాజం మనది. కడుపు నిండా తినడానికి, కంటి నిండా నిద్ర పోవడానికి, నోరారా నవ్వడానికి కూడా ఎన్నో ఆంక్షలు! ఈ సంకెళ్లను తెంచుకోవడానికి భారతీయ మహిళల పోరాటం కొన సాగుతోంది. 2020లో సుప్రీంకోర్టు తీర్పు తరువాత త్రివిధ దళాల్లో మహిళల సంఖ్య 11,414కు చేరింది. ఆర్మీలోనే 7,054 మంది చేరారు. వీరిలో 10 మంది ఈ ఏడాదే తమతమ విభాగాల్లో అత్యు న్నత స్థాయికి చేరారు. స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ ఏర్పాటు చేసిన ఆజాద్ హింద్ ఫౌజ్‌లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కెప్టెన్ లక్ష్మి సెహగల్ నేతృత్వంలో కదం తొక్కిన ఘన చరిత్ర మన నారీ లోకానిది. అన్ని రంగాల్లోనూ సమాన హక్కుల సాధనకు ఆ పోరాట స్ఫూర్తే ఆదర్శం.

## రిలయన్స్, డిస్నీ మధ్య కుదిరిన ఒప్పందం- రూ.70వేల కోట్ల విలువ




న్యూఢిల్లీ :

భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండిస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు సంయుక్తంగా వెల్లడించాయి. విలీన సంస్థ విలువ దాదాపు రూ.70వేల కోట్లు (8.5 బిలియన్ డాలర్లు)గా ఉంటుందని అంచనా. విలీన ఒప్పందాలనూ ఇరు సంస్థలు ప్రకటించాయి. కొత్త కంపెనీలో రిల యన్స్, దాని అనుబంధ సంస్థలకు 63.16 శాతం మెజారిటీ వాటా ఉంటుంది. డిస్నీకి మిగతా 36.84 శాతం వాటా ఉంటుంది. ఇందులో రెండు స్ట్రీమింగ్ సర్వీసులు, 120 టెలివిజన్ చానల్స్ ప్రసారం కానున్నాయి. వీటి విలీనంతో దేశంలోనే అతి పెద్ద ఒటిటి సంస్థగా ఏర్పాడనుంది. కొత్త సంస్థకు ముకేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఛైర్‌పర్సన్‌గా ఉంటారు. డిస్నీ మాజీ ఉన్నతోద్యోగి ఉదరు శంకర్ వైస్ ఛైర్మన్‌గా ఉండాలని ఇరు సంస్థలు అంగీకారానికి వచ్చాయి. కొత్త సంస్థలో రిలయన్స్ రూ.11,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

## ఎఐతో కొలువులకు దెబ్బ

ఇన్ఫోసిస్ డెలివరీ కో హెడ్ వ్యాఖ్యలు

బెంగళూరు : కృత్రిమ మేధా (ఎఐ)తో ఉద్యోగాలు పోతాయని ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ హెచ్‌సి పేర్కొన్నారు. నూతన టెక్నాలజీతో ఉద్యోగాలపై వేటు తప్పకపోవచ్చన్నారు. ఎఐ వల్ల కంపెనీల్లో భవిష్యత్తులో నియామకాలు తగ్గుతాయని పేర్కొన్నారు. జనరేటివ్ ఏఐ వంటి న్యూ టెక్నాలజీస్‌తో రాబోయే రోజుల్లో కంపెనీలకు కొద్దిమంది ఉద్యోగులు సరిపోతారని, ఫలితంగా నియామకాలు మందగిస్తాయని అన్నారు. వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో ఎఐ ప్రభావం తీవ్రతరం కావొచ్చన్నారు.

## గుంటూరు ప్లాంట్‌లో ఇక మసాలల తయారీ




### రూ.30 కోట్ల పెట్టుబడులు

### ఎంటిఆర్ సిఇఒ సంజయ్ బాసిన్ వెల్లడి

హైదరాబాద్:

గడిచిన మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రూ.100 కోట్ల పెట్టుబడుల వ్యయం చేశామని ప్రముఖ మాసాల ఉత్పత్తుల కంపెనీ ఎంటిఆర్ తెలిపింది. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంటిఆర్ సిఇఒ సునరు బాసిన్ మాట్లాడుతూ.. తమ సంస్థ 100 ఏళ్ల వార్షికోత్సవం జరుపుకుంటుందని అన్నారు. గుంటూరులోని తమ ప్లాంట్‌లో ప్రస్తుతం మిర్చీ ఉత్పత్తులను తయారు చేస్తున్నామన్నారు. ఇకపై మసాల ఉత్పత్తుల తయారీని కూడా చేపట్టనున్నామన్నారు. ఇందుకోసం రూ.30 కోట్ల పెట్టుబడి వ్యయం చేయనున్నామన్నారు. తమ పోర్టుపోలియోలో 145 ఉత్పత్తులు ఉన్నాయని.. మరికొన్నిటినీ జోడించనున్నామని తెలిపారు. తమ మాతృసంస్థ ఓర్క్లా 42 దేశాల్లో కార్యకలాపాలు కలిగి ఉందని.. 11 ఫ్యాక్టరీలు, 3వేల పైగా ఉద్యోగులను కలిగి ఉందన్నారు. ఓర్క్లా కింద ఎంటిఆర్, ఈస్టర్న్, ఇంటర్నేషనల్ బిజినెస్ యూనిట్లలో 12 పోర్టుపోలియే కంపెనీలను కలిగి ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 1.5 లక్షల అవుట్‌లెట్లలో తమ ఎంటిఆర్ ఉత్పత్తులు లభ్యమవుతాయన్నారు. ప్రతీ 5వేల జనాభా పైబడిన గ్రామాల్లో విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు.

## ఎన్నికల వేళ జిడిపికి రెక్కలు..!

బిజినెస్ డెస్క్ :

మరికొన్ని రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు అనుహ్యాంగా జిడిపి అమాంతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) ఏకంగా 8.4 శాతం పెరిగినట్లు కేంద్ర గణంకాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఒ) ప్రకటించింది. గురువారం వెల్లడించిన ఈ గణంకాలు ఆర్‌బిఐ అంచనాల కంటే ఎక్కువగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆర్‌బిఐ సహా అనేక అంతర్జాతీయ, జాతీయ ఎజెన్సీలు, విత్త సంస్థలు భారత వృద్ధి రేటు 7 శాతం దిగువన ఉండొచ్చని ఇంతక్రితం అంచనా వేశాయి. డిసెంబర్ త్రైమాసికంలో జిడిపి 6.5 శాతానికి పరిమితం కావొచ్చని ఆర్‌బిఐ ఇటీవల పేర్కొంది. ఈ అంచనాలకు భిన్నంగా ప్రధాని మోడీ ప్రభుత్వ గణంకాలు ఉండటం గమనార్హం. 2011-12 స్థిర ధరలతో పోల్చితే గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో జిడిపి విలువ రూ.43.72 లక్షల కోట్లకు పెరిగింది. 2022-23 ఇదే త్రైమాసికంలో రూ.40.35 లక్షల కోట్లుగా ఉందని.. దీంతో పోల్చితే 8.4 శాతం పెరుగుదల నమోదయ్యిందని ఎన్ఎస్ఒ వెల్లడించింది. 2023-24లో 7.6 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని ఎన్ఎస్ఒ తాజా అంచనాల్లో పేర్కొంది. కాగా.. 2022-23లో తొలుత ప్రకటించిన 7 శాతం వృద్ధిని.. 7.2 శాతానికి పెంచి సవరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో భారత జిడిపి 7.8 శాతం, జులై నుంచి సెప్టెంబర్ త్రైమాసికంలో 7.6 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో నిర్మాణ రంగం ఏకంగా 10.7 శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు ఎన్ఎస్ఒ చూపించింది. తయారీ రంగం 8.5 శాతం పెరిగింది. రేటింగ్ ఎజెన్సీలు, దిగ్గజ విత్త సంస్థల పరిశోధన సంస్థల అంచనాను మించి జిడిపి పెరుగుదల చోటు చేసుకోవడం నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గడిచిన క్యూ3లో భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ అంచనా వేయగా.. 6.76.9 శాతంగా నమోదు కావొచ్చని ఎస్‌బిఐ రీసెర్చ్ విశ్లేషించింది. మరోవైపు ఆర్‌బిఐ అంచనాలు 6.5 శాతం మించి ఎన్ఎస్ఒ అనుహ్య గణంకాలను ప్రకటించడం విస్మయాన్ని కలిగిస్తోంది. ప్రజల ఆదాయాల్లో పెద్ద మార్పులు లేకపోయినప్పటికీ.. పెట్టుబడులు, ఆర్థిక వ్యవస్థలో గొప్ప సానుకూలాంశాలు కానరాకపోయినప్పటికీ 8 శాతం ఎగువన జిడిపి పెరగడం విమర్శలకు దారి తీస్తోంది. ఇవి ఎన్నికల ఎత్తుగడ గణంకాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఒప్పో నుంచి ఎఫ్25 ప్రో 5జి



న్యూఢిల్లీ :

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో మధ్య స్థాయి 5జి సెగ్మెంట్‌లో ఎఫ్25 ప్రో 5జిని విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.23,999గా నిర్ణయించింది. 6.7 అంగుళాల అమోలెడ్ డిస్ప్లే కలిగిన ఈ ఫోన్ 64 మెగా ఫిక్సల్ ప్రధాన కెమెరాతో ఆవిష్కరించింది. బ్లూ, లావా రెడ్ రంగుల్లో తయారు చేసిన ఈ ఫోన్ మార్చి 5 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అమ్మకాలను ప్రారంభించనున్నట్లు తెలిపింది.

## పేటియంలో సాఫ్ట్‌బ్యాంక్ మరో 2% వాటాల విక్రయం

న్యూఢిల్లీ :

ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియంకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఆర్‌బిఐ ఆంక్షలను ఎదుర్కొంటున్న పేటియం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్‌లో ఇటీవల జపాన్‌కు చెందిన పెట్టుబడుల సంస్థ సాఫ్ట్‌బ్యాంక్ కొన్ని వాటాలను విక్రయించడం గమనార్హం. గత నెల రోజుల్లో ఓపెన్ మార్కెట్ ద్వారా దాదాపు 1.37 కోట్ల షేర్లను అమ్మేసినట్లు గురువారం రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. దీంతో పేటీఎం మాతఅసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌లో ఆ కంపెనీ వాటా 5.01 శాతం నుంచి 2.83 శాతానికి తగ్గింది. 2022 సెప్టెంబరు నాటికి పేటియంలో సాఫ్ట్‌బ్యాంక్‌కు 17.5 శాతం వాటా ఉండేది. అప్పటినుంచి పలుమార్లు తమ వాటాలను విక్రయిస్తూ వచ్చిన సాఫ్ట్‌బ్యాంక్.. చివరిసారిగా జనవరి 24న మరో రెండు శాతం వాటాలను ఉపసంహరించుకుంది. గతేడాది వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే, అలీబాబా గ్రూప్ వంటి అంతర్జాతీయ సంస్థలు పేటియం నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.



# ఎల్ ఆర్ ఎస్ కొత్త దరఖాస్తులకు అనుమతి ఇవ్వాలి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ఎల్ ఆర్ ఎస్, బిల్డింగ్ పర్మిషన్ విషయంలో కట్ ఆఫ్ డేట్ పెంచడం తోపాటు కొత్త దరఖాస్తు దారులకు కూడా అనుమతి ఇవ్వాలిఇటీవల ప్రభుత్వం దృష్టి సారించిన అనధికారిక మరియు అక్రమ లే అవుట్ లకు సంభందించి లాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్) విషయం లో 2020 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులకు ప్రభుత్వం నుండి ఉన్న అడ్డంకులు తొలగించి వాటిని పరిష్కరించవలసినదిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 2020 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు లబ్ధి చేకూరనుంది.ఇట్టి విషయమై గతంలో తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ శాఖ, తెలంగాణ ద్వారా ఒక మెమో నెం. 14148/%ూా+.×××%/2020. తేది: 30-12-2020 తేది: 30-12-2020 నుజారీ చేశారు.అందులో అనధికారిక మరియు అక్రమ లే అవుట్ లకు సంభందించి బిల్డింగ్ పర్మిషన్ విషయమై ఒక తేదీని 26-08-2020 కట్ ఆఫ్ డేట్ గా పరిగణించి ఆ తేది తర్వాత రిజిస్ట్రేషన్ చేయబడ్డ అనధికారిక మరియు అక్రమ లే అవుట్ లకు సంబంధించిన ప్లాట్ లకు బిల్డింగ్ పర్మిషన్ ను నిలుపుదల చేశారు. లాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్) క్రింద కనీసం దరఖాస్తు చేసుకొనుటకు కూడా అవకాశం లేకుండా పోయింది. 26-08-2020 తేది తరువాత అనధికారిక మరియు అక్రమ లే అవుట్ నందు ప్లాట్ కొన్న చాలా మంది గత మూడు సంవత్సరాలుగా స్వంత ఇల్లు నిర్మ%శీ%చుకోవడానికై బిల్డింగ్ పర్మిషన్ కొరకు ఎదురు చూస్తున్నారు.కావునా, ప్రభుత్వం 2020 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులతో పాటు సంబంధిత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ శాఖ, తెలంగాణ రూపొందించిన మెమో లో పేర్కొన్న కట్ ఆఫ్ తేది 26-08-2020 పై సమీక్షించి ఆ యొక్క తేదీని పొడిగించడం (నూతన ప్రభుత్వం ఏర్పాటైన తేది) కానీ ఎత్తివేయడం కానీ చేస్తే ఆ తేది తరువాత అనధికారిక మరియు అక్రమ లే అవుట్ నందు ప్లాట్ కొన్న చాలా మందికి అడ్డంకులు తొలగి బిల్డింగ్ పర్మిషన్ కి అనుమతి లభిస్తుందని తద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం కూడా సమకూరుతుంది అని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వివిధ రియల్ ఎస్టేట్ %ు% బిల్డర్ యూనియన్ లు, వాపోతున్నారు.ప్రభుత్వం కొత్త దరఖాస్తు దారుల పై ద్రుష్టి సారించి అందరికి మేలు జరిగే విధంగా ఉండాలని కోరుతున్నారు.కొన్ని జిల్లా కేంద్రాలలో ప్రజల నుండి ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలలో కొత్త దరఖాస్తు దారులు వినతిపత్రాలు ఇస్తూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సర్కార్ అని చెప్పుకొచ్చే రేవంత్ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి?

# రైతులకు దన్నుగా నిలవడమే ధ్యేయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనలోకి తిరిగి తెలంగాణ**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతులకు దన్నుగా నిలుస్తూ సాగు రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాగు రంగంలోని ప్రతికూలతలు తట్టుకుంటూ రైతులకు రక్షణగా నిలిచేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)లో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేరింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పీఎంఎఫ్‌బీవై సీఈవో, కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేష్ చౌహాన్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీఎంఎఫ్ బీవైలో 2016 నుంచి 2020 వరకు తెలంగాణ ఉన్న విషయం, ఆ తర్వాత నాటి ప్రభుత్వం దాని నుంచి ఉప సంహరించుకున్న తీరుపై చర్చ జరిగింది. పీఎంఎఫ్‌బీవైలోకి రాష్ట్ర ప్రభుత్వం తిరిగిచేరడంతో వచ్చే పంట కాలం నుంచి రైతులు ఈ పథకం నుంచి పంటల బీమా పొందనున్నారు. పీఎంఎఫ్ బీవైతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, పంటలు నష్టపోయినప్పుడు సకాలంలోనే పరిహారం అందుతుందని రితేష్ చౌహాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో రైతు కేంద్రిత విధానాల అమలుకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్ :**

మందమర్రి ఏరియాలో నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా ఎస్ఓ టు జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. మందమర్రి ఏరియాలో నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో మొదటి విడతగా రెండు కోర్సులు 21 మందితో డ్రోన్ టెక్నీషియన్ ట్రైనింగ్, 30 మందితో సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ ప్రారంభించారు. ఈ కోర్సులలో శిక్షణ పొంది విజయవంతంగా ముగించుకున్న యువతకు శుక్రవారం ఎస్ఓ టు జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్లలో నిర్వహిస్తున్న శిక్షణను యువత సద్వినియోగం చేసుకొని ముందు ముందు వారు స్వయం ఉపాధి సాధిస్తూ సొంతంగా వారి కాళ్ళ మీద వారు నిలబడాలని తెలియజేశారు. అలాగే ఈ రెండు వారాలలో డ్రోన్, సోలార్ టెక్నీషియన్ కోర్సులను ముగించుకున్న అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఏఎస్ఓ రవీందర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఇన్చార్జి మరియు జి వి టి సి మేనేజర్ శంకర్, జీవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ ట్రైనింగ్ ఫ్యాకల్టీ జయంత్, పాల్ మరియు తేజ, డ్రోన్ టెక్నీషియన్ ఫ్యాకల్టీ సందీప్, జివిటిసి సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహా శివరాత్రికి పాలకుర్తిలో పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి**

**జాతర పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





అక్షిత న్యూస్ రాయపర్తి (పాలకుర్తి)

ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చరిత్రలో ఇంకెప్పుడు జరగని రీతిలో అద్భుతంగా జాతరను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అలాగే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అనారోగ్యంతో వచ్చే భక్తులకు మందులు అందజేసి, డాక్టర్స్, స్టాఫ్, అంబులెన్స్ వాహనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఈఓ లక్ష్మీ ప్రసన్న, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ వెంకన్న, ఏసిపి నర్సయ్య, ఎంపీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చాంపియన్ పుణెరి పల్టాన్

**ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్ పుణె సొంతం**

**ఫైనల్లో హర్యానా స్టీలర్స్‌పై గెలుపు**

**ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్**

నాలుగు పాయింట్లు సాధించిన పంకజ్ మోహిత్.. పుణెరి పల్టాన్‌ను ఆధిక్యంలో నిలిపాడు. 9-13తో హర్యానా ఆలౌట్ ప్రమాదంలో నిలువగా.. విశాల్ మెరుపు రెయిడ్‌తో ఆ జట్టను రేసులో నిలిపాడు. ప్రథమార్థం ఆట ముగిసే సరికి పుణెరి పల్టాన్ 13-10తో ముందంజ వేసింది.

పుంజుకున్నప్పటికి..! :

సెకండ్ హాఫ్‌లో హర్యానా స్టీలర్స్ పుంజుకునే ప్రయత్నం చేసినా ప్రయోజనం దక్కలేదు. ద్వితీయార్థం ఆరంభంలోనే రెయిడ్ పాయింట్ సాధించిన పుణెరి పల్టాన్ 14-10తో జోరు కొనసాగించింది. ఓ దశలో 18-11తో పుణెరి పల్టాన్ గెలుపు ఖాయం చేసుకుంది. శివం, సిద్దార్థ్ దేశాయ్, వినయ్, మోమిత్‌లు మెరవటంతో హర్యానా స్టీలర్స్ పుంజుకుంది. ఆఖరు పది నిమిషాల్లో పాయింట్లు సాధించిన హర్యానా స్టీలర్స్ పాయింట్ల అంతరం కుదించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ద్వితీయార్థంలో పుణెరి పల్టాన్‌తో సమానంగా హర్యానా స్టీలర్స్ సైతం 15 పాయింట్లు సాధించినా... తొలి 20 నిమిషాల్లో సాధించిన మూడు పాయింట్ల ఆధిక్యమే పుణెరి పల్టాన్‌ను ఈ సీజన్ ప్రొ కబడ్డీ లీగ్ చాంపియన్‌గా నిలిపింది.







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రొ కబడ్డీ లీగ్‌కు కొత్త చాంపియన్ వచ్చేసింది. పుణెరి పల్టాన్ ప్రొ కబడ్డీ లీగ్ చాంపియన్‌గా అవతరించింది. ఉత్కంఠగా సాగిన టైటిల్ పోరులో హర్యానా స్టీలర్స్‌పై అద్భుత విజయం నమోదు చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని జీఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతిమ పోరులో పుణెరి పల్టాన్ అత్యుత్తమ ఆటతీరు కనబరిచింది. ఉత్తమ డిఫెన్స్ జట్ల నడుమ సాగిన టైటిల్ పోరులో 28-25తో హర్యానా స్టీలర్స్‌పై పుణెరి పల్టాన్ గెలుపు ఢంకా మోగించింది. పుణెరి పల్టాన్ తరఫున పంకజ్ మోహిత్ 9 రెయిడ్ పాయింట్లతో చెలరేగగా.. మోహిత్ గోయత్ (5), అస్లాం ఇమాందార్ (4), డిఫెండర్ గౌరవ్ ఖత్రి (4) రాణించారు. హర్యానా స్టీలర్స్ తరఫున శివం (6), సిద్దార్థ్ దేశాయ్ (4), వినయ్ (3), మోహిత్ రాణించారు. ఊహించినట్టుగానే ఫైనల్లో ఫలితాన్ని డిఫెన్స్ బలమే శాసించింది. పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్ రెయిడింగ్‌లో సమానంగా 17 పాయింట్లు సాధించాయి. డిఫెన్స్‌లో పుణెరి పల్టాన్ 9 పాయింట్లు సహా ఓ ఆలౌట్ బోనస్ దక్కించుకుంది. హర్యానా స్టీలర్స్ ఐదు ట్యాకిల్స్‌కే పరిమితమై టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. ప్రొ కబడ్డీ లీగ్‌లో వరుసగా రెండో ఏడాది ఫైనల్‌కు చేరుకున్న పుణెరి పల్టాన్ పట్టు పట్టుదలతో టైటిల్ పట్టేసింది.

## ఆద్యంతం ఉత్కంఠ

పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్. ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్లో రెండు ఉత్తమ డిఫెన్స జట్లు. రెయిడింగ్‌లో, డిఫెన్స్‌లో రెండు జట్లు సమవుజ్జీలు. దీంతో సహజంగానే టైటిల్ పోరు ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. ఆరంభంలో పది నిమిషాల్లో రెండు జట్లకూ పెద్దగా పాయింట్లు లభించలేదు. ఇరు జట్లు బలమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని నిలువరించాయి. 7-7తో మ్యాచ్ రసపట్టులో సాగుతున్న దశలో పుణెరి పల్టాన్ రెయిడర్ పంకజ్ మోహిత్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. చావోరేవో రెయిడ్‌లో పంకజ్ మోహిత్ కూతలో కేక పెట్టాడు. సూపర్ రెయిడ్‌లో




# ఆరోపణలు చేసుకోవడం కాదు...

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం కాదు.... ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు కార్మికులు సామాన్య ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అధికారపాలక పక్షాలు ప్రతిపక్షాల పార్టీలు వాటి సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టకుండా ప్రాజెక్టుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని చెరువులు కాలువలు ఎండిపోతున్నాయని దాని ఫలితంగా పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినప్పటికీ కుడికాలువకు మూడు టీఎంసీలు నీటిని విడుదల చేయడం సరైన కాదన్నారు ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండిపోతున్న కాపాడలేని ప్రభుత్వం కుడికాలు నీటిని విడుదల చేసుకుంటుంటే ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పంటలు ఎండిపోయి కష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో తిరుగాలన్నారు. పంటల బీమా అమలు కాకపోవడం నష్టపరిహార%శీ% ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని దానికి సమయం దగ్గర పడుతున్నందున వెంటనే ఆ గ్యారంటీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన రెండు పథకాలు కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పందు తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ జెండా కొండంత అండ

**బీఆర్ఎస్ కార్యాలయం నిర్మాణం పనుల్లో వేగం పెంచాలి**

**నల్లమోతు సిద్ధార్థ**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణం పనులను యువనేత, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ శుక్రవారం పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని గుత్తేదారులను ఆదేశించారు. మిర్యాలగూడ నియోజక ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. తాము ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలోనే ఉంటామని భరోసా ఇచ్చారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా కచ్చితంగా ఆదుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ పట్ల ప్రజల్లో ఇంకనూ సదభిప్రాయం, విశేష ప్రజాదరణ కొనసాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాబీ జెండా కొండంత అండ అని చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నల్లమోతు భాస్కర్ రావుదేనని పేర్కొన్నారు. నల్లమోతు సిద్ధార్థ వెంట అడవిదేవులపల్లి మండల ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, దామరచర్ల మండల జడ్పీటీసీ ఆంగోతు లలిత హాతిరాం నాయక్, అడవిదేవులపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, వింజం శ్రీధర్, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీ, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. అన్ని పని దినాల్లో ఉదయం 10.30 నుంచి 5.00 గంటల వరకు కేంద్రాలు కొనసాగుతాయని వివరించారు. ఆయా కేంద్రాల్లో ఒక అధికారి, ఆపరేటర్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీస్



బందోబస్తు కల్పించాలని ఆదేశించారు.అలాగే జిల్లాలోని ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లోకి పోలీసులు అనుమతించిన తరువాతే అధికారులు, సిబ్బంది లోపలికి వెళ్లాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని స్పష్టం చేశారు. అంతకుముందు.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీ ఎస్) శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో మాట్లాడారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు, ప్రజాపాలన దరఖాస్తుల పై వివరాలు సేకరించారు. ఈ నెలలో మొత్తం పరీక్షలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొందరి దరఖాస్తులలో సమాచారం, జిరాక్స్ కాపీలు లేవని, వాటిని త్వరలో ప్రారంభించనున్న ప్రజా పాలన సేవ కేంద్రాల్లో మళ్లీ ఇవ్వవచ్చని, అలాగే నూతన దరఖాస్తులు చేసుకోవచ్చని సీఎస్ స్పష్టం చేశారు. ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లోఏర్పాటు చేయనున్న ప్రజా పాలన సేవ కేంద్రాల్లో నూతన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు. ఆయా కేంద్రాల్లో ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ దానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలని తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఇంటర్, పదో తరగతి పరీక్షల పై సమీక్షించారు. ఈ నెల మొత్తం పరీక్షలు కొనసాగుతాయని వివరించారు. ఒక నిమిషం ఆలస్యంగా విద్యార్థులు వస్తే సరైన కారణం ఉంటే అనుమతించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రతీ ఒక్కరినీ తనిఖీ చేసి లోపలికి పంపాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాకా ఎవరినీ బయటికి పంపవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెల్ ఫోన్లు అనుమతించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఓ పిడి మొగులప్ప, డీఐఈఓ శ్రీనివాస్, డీ ఈఓ రాము డీపీఓ రంగాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి ..కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలో 2023 వరకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను వడ్డీలో90 శాతం మాఫీని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా తెలియజేయలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.శుక్రవారం అమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో వివిధ అంశాలపై సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను వడ్డీ పై 90% మాఫీ ప్రకటించిన విషయాన్ని ఆటో ప్రచారం ద్వారా విస్తృతంగా తెలియజేయాలని, మార్చి 31 లోగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి ఈ మాఫీ వర్తిస్తుందన్న విషయాన్ని అన్ని అవార్డులలో అందరికీ తెలియజేసి ప్రజలందరూ



సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మున్సిపాలిటీలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొత్త బోర్లు వేయవద్దని ,నీటిని నిల్వ ఉంచే సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు.ప్రజాపాలనకు సంబంధించి వార్డులలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, చిట్యాల మున్సిపల్ కమిషనర్ పి.వీరేందర్, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి , నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య ,హాలియా మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ ,నందికొండ మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, చండూరు మున్సిపల్ కమిషనర్ కరణ్, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసఫ్, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ పాల్గొన్నారు.

## జీరో కరెంట్ బిల్లులు ప్రారంభం

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వినియోగదారులకు జీరో బిల్లులు శుక్రవారం నాడు ఇవ్వడం జరిగింది అడవిదేవులపల్లి మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లావుడు శీను నాయక్ వినియోదారులకు జీరో బిల్లులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి గృహజ్యోతి పథకం రానివారు వారి యొక్క ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన తెల్ల రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు,విద్యుత్ సర్వీస్ నెంబర్ వివరాలు ఎంపీడీవో ఆఫీసులో ఇచ్చి తదుపరి ఎంపీడీవో ఆఫీస్ వారిచ్చిన



రసీదును విద్యుత్ శాఖ అధికారులకు ఇచ్చి గృహ జ్యోతి పథకం పొందాలున్నారు.ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, లైనమెన్ లావూడు శీను నాయక్ మరియు ఘాసిరాం,బండి శివ, నాగరాజు పాల్గొన్నారు.

# జనం కోసం జనయాత్రి

### ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా శుక్రవారం సీతారామపురంలోని 44 వ వార్డ్ కౌన్సిలర్ మల్గం రమేష్ సహకారంతో, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో, ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా ప్రజలు వచ్చి బీపీ షుగర్ టెస్టులు చేయించుకుని ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు, మల్గం రమేష్ మాట్లాడుతూ వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. ప్రజలు వైద్య శిబిరాలలో తమకున్న జబ్బులకు సంబంధించి సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవడానికి జనయేత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ మాట్లాడుతూ ప్రతీ నెల ఒకటిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తుంటామని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని వారు తెలిపారు. కొంత సమయాన్ని కేటాయించుకొని ఉదయం, రాత్రి తిన్న తర్వాత కొద్దిసేపు నడక చిన్న వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు ఉచిత వైద్య శిబిరంలో థైరాయిడ్ పరీక్షలను కూడా ఉచితంగా చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మల్గం రమేష్, ల్యాబ్ టెక్నీషియన్స్.. రమణారెడ్డి, కృష్ణా, ఖాసిం,యాదగిరి, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు,. సందీప్, షాహీర్, సాయి, హాఫీజ్ ఉద్దీన్ సాబ్, అవిరెండ్ల సందీప్, ఉమా, మేఘన, నవ్య పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి (పాలకుర్తి)**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం రోజు మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.పాలకుర్తి మండల కేంద్రంలోని సిసి రోడ్లతో పాటు మండలంలోని దర్ద, వావిలాల, మల్లంపల్లి గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని, అన్ని గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శులు కుమారస్వామి, భాస్కర్, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శిలు పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి పకడ్బందీ ఏర్పాట్లు...

### అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి....

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ మేరకు భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. అలాగే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అనారోగ్యంతో వచ్చే భక్తులకు మందులు అందజేసి, డాక్టర్స్, స్టాఫ్, 108 వాహనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అదే విధంగా భక్తులకు తాగునీరు 24 గంటలు అందించాలన్నారు. ఆలయం లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నిరంతర అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 24 గంటలు బస్సులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బావుల వద్ద కంచెలు, పెయింట్ వేసి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బెల్ట్ షాపులను మూసివేయాలని పేర్కొన్నారు. చలువ పందిళ్ళు, భక్తుల రద్దీ దృష్ట్యా ప్రసాదం కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగె మొత్తం 32 సీసీ కెమెరాలతో బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. వీఐపీ దర్శనాల కోసం ఒక్కరికీ 1000 రూపాయలు చెల్లించాలని అన్నారు. అలాగే ఈ బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలని ఆమె కోరారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఈఓ లక్ష్మీ ప్రసన్న, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ వెంకన్న, ఏసిపి నర్సయ్య, ఎంపీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఝాన్సీ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి (తొర్రూరు)**



తొర్రురు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నాడు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్, తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ కమిటీ ఎన్నిక

### - అధ్యక్షుడు గా సైదులు ముదిరాజ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం (ఒకటవ వార్డు) మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నల్లగొండ



జిల్లా మత్స్యశాఖ ఎన్నికల అధికారి శరత్ సమక్షంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఆ సహకార సంఘం అధ్యక్షుడుగా నూతి సైదులు ముదిరాజ్, ఉపాధ్యక్షుడుగా నూతి లింగస్వామి ముదిరాజ్, కార్యదర్శిగా నూతి పెద్ద లింగస్వామి, డైరెక్టర్లుగా నూతి రామలింగం, నూతి చంద్రయ్య, నూతి మహాలింగం, నూతి శ్రీహరి, నూతి అశోక్, నూతి శ్రీను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రెండోసారి సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన నూతి సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మత్స్య సహకార సంఘం సభ్యులకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఆ సంఘం సభ్యులు ఘనంగా అభినందించారు.

## గృహ వినియోగదారులకు జీరో బిల్లులు

### చైర్మన్ భార్గవ్, మాజీ చైర్మన్ నాగలక్ష్మి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గృహజ్యోతి పథకం కింద మిర్యాలగూడ పట్టణంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వినియోగదారులకు ప్రయోజనం పొందుతున్న గృహ వినియోగదారులకు జీరో బిల్లులను శుక్రవారం సాయంత్రం పట్టణం లోని వార్డులలో ఇంటింటికి తిరిగి అర్హులైన గృహ వినియోగదారులకు జీరో బిల్లులను చైర్మన్ భార్గవ్, మాజీ చైర్మన్ నాగలక్ష్మి, విద్యుత్ ఒన్ టౌన్ ఏఈ వెంకట్ రెడ్డితో కలిసి అందజేశారు. కార్యక్రమంలో లైన్ మెన్ జనార్ధన్, హెల్పర్ మునీర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బిల్లులను చైర్మన్ భార్గవ్, మాజీ చైర్మన్ నాగలక్ష్మి, విద్యుత్ ఒన్ టౌన్ ఏఈ వెంకట్ రెడ్డితో కలిసి అందజేశారు.

## రాజకీయాలు చేయవద్దు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ పై నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనేకుట్రలు చేస్తుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు..శుక్రవారం పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకుల బృందంతో జనగామ ఎమ్మెల్యే పల్లా కలిసి మేడిగడ్డ ప్రాజెక్టు ను పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ లోని 88పిల్లర్లలోని కుంగిన మూడు పిల్లర్లను మరమ్మతు చేసి రైతాంగాన్ని ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం స్వార్ధ రాజకీయాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అనడం వారి అవివేకానికి నిదర్శనం.ఆరు నెలలో మేడిగడ్డ బ్యారేజీని పూర్తి చేసి రైతులకు సాగునీరు ఇవ్వాల్సింది పోయి రాజకీయం చేయడం మంచి పరిణామం కాదన్నారు. సాగు, తాగు నీరు లేక నాలుగు జిల్లాల



ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారు..ఇప్పటికైనా రైతులపై ప్రేమతో వెంటనే మరమ్మతు పనులు చేపట్టి పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.అనంతరం కుంగిన పిల్లర్ల వద్ద కాపర్ డ్యామ్‌ను నిర్మించాలి..తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తాగు, సాగు నీరుపై ప్రజలు ఆధారపడ్డారని పేర్కొన్నారు...

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## శ్రీవిష్ణు కొత్త చిత్రాలు

కెరీర్ ఆరంభం నుంచి వైవిధ్యమైన కథాంశాలను ఎంపిక చేసుకొని సినిమాలు చేస్తున్నారు యువ హీరో శ్రీవిష్ణు. ముఖ్యంగా ప్రేమకథా చిత్రాలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌లో తనదైన నటనతో మెప్పిస్తున్నారు. గురువారం శ్రీవిష్ణు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త చిత్రాలను ప్రకటించారు. ఈ రెండు చిత్రాలను గీతా ఆర్ట్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు తెరకెక్కిస్తుండటం విశేషం.ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ నిర్మిస్తున్న చిత్రానికి 'నిను వీడని నీడను నేనే' ఫేమ్ కార్తీక్‌రాజు దర్శకత్వం వహించనున్నారు. విద్యా కొప్పినీడి, భానుప్రతాప, రియాజ్ చౌదరి నిర్మాతలు. శ్రీవిష్ణు నటిస్తున్న 18వ చిత్రమిది. చక్కటి ప్రేమకథతో వినోద ప్రధానంగా ఈ సినిమాను తెరకెక్కించబోతున్నామని మేకర్స్ తెలిపారు.



## తల్లి కాబోతున్న దీపిక

దీపికా పదుకోన్‌కు శుభాకాంక్షలు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. నెటిజన్లు, సెలబ్రిటీలు సోషల్‌మీడియాలో ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులమీద పోస్టులు పెడుతున్నారు. ఎందుకీ శు భాకాంక్షలు? అనుకుంటున్నారా!. దీపిక తల్లి కాబోతున్నారు. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ రణబీర్, దీపికా కలిసి తమ ఇన్‌స్టా ద్వారా అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పేశారు. సెప్టెంబర్లో డెలివరీ డేట్ ఇచ్చినట్టు తన పోస్ట్‌లో పొందుపరిచారు దీపిక. 'మా ఇద్దరికీ పిల్లలంటే ప్రాణం. పిల్లలతో ఇల్లు కళకళలాడే రోజుకోసం ఎదురుచూస్తున్నాం' అని సంతోషం వ్యక్తం చేశారు దీపిక. ఇంకా చెబుతూ 'మా పిల్లల్ని సెలబ్రిటీ స్టేటస్‌కి దూరంగా పెంచాలని నిర్ణయించుకున్నాం.

## రైతు కష్టాల సాగు

వంశీ తుమ్మల, హారిక బల్ల ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సాగు'. వినయ్‌రత్నం దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డా?యశస్వి వంగా నిర్మించారు. నిహారిక కొణిదెల సమర్పకురాలిగా వ్యవహరించారు. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌తో పాటు వివిధ ఓటీటీ మాధ్యమాల్లో ఈ నెల 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా గురువారం ఈ సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ 'వ్యవసాయదారుల జీవితాల్లో ఆశలను నింపే కథాంశమిది. ఎలాంటి కష్టాలు వచ్చినా పట్టుదలతో ముందుకుసాగాలనే సందేశాన్నిస్తున్నాం. ఈ సినిమాలో రైతు కష్టాలను ఆవిష్కరించాం' అని చెప్పింది.





బ్లాక్ డ్రెస్ లో డింపుల్ హయాతి గ్లామర్ షో

# శిల్పారామంకు పూర్వ వైభవం తీసుకువస్తాం

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

### నిథమ్, శిల్పారామంను సందర్శించిన మంత్రి .

**, శేరిలింగంపల్లి: అక్షిత ప్రతినిధి**



పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడంతో పాటు ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే అత్యుత్తమ పర్యాటక, ఆతిథ్య ఉన్నత విద్యా, శిక్షణ సంస్థగా నిథమ్ ను తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గచ్చిబౌలీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) సంస్థను, మాధాపూర్ లోని శిల్పారామంను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. మొదటగా నిథమ్ లోని అకడమిక్ బ్లాక్ లోని క్లాస్ రూంలు, హాస్పిటాలిటీ బ్లాక్ లోని కిచెన్, బేకరీ, ట్రైనీ రెస్టారెంట్ మాక్ రూమ్స్, తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి బెంచ్ పై కూర్చొని విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం నిథమ్ నిర్వహణపై మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు. పర్యాటక రంగంలో టూరిస్ట్ గైడ్ ల పాత్ర కీలకమని, వారు పర్యాటక ప్రాంతాలు, చరిత్ర గురించి పరిజ్ఞానం ఉండాలన్నారు. అంతే కాకుండా అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని, గైడ్స్ కు ఫారెన్ లాంగ్వేజ్ కోర్స్ లను కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని, దీనికి ఇఫ్లూ తో అసోసియేట్ కావాలని అన్నారు. ఆ తర్వాత మాదాపూర్ లోని శిల్పారామాన్ని మంత్రి జూపల్లి సందర్శించారు. శిల్పారామం నిర్వహణ, అభివృద్ధిపై ఎథ్నిక్ హాల్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ%ౌా%. డిజిటల్ యుగంలో ప్రపంచమే కుగ్రామంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా పర్యాటక, ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవడం వల్ల అత్యధిక వేతనాలు పొందవచ్చని మంత్రి సూచించారు. విదేశీ పర్యాటకులు అధిక సంఖ్యలో మన రాష్ట్రానికి విచ్చేసేటట్టు పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుస లో ఉండేటట్టు ప్రణాళికలు చేసి ఆచరణలో పెడుతాము అన్నారు. శిల్పారామం కి విదేశీ పర్యాటకుల సంఖ్యా అధికంగా వచ్చేటట్టు వారికీ మన సంస్కృతి సంప్రదాయాలు శిల్పారామం ద్వారా ప్రపంచానికి తెలియచేస్తాము అన్నారు. శిల్పారామం ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. శిల్పారామంకు పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ, నిథమ్ డైరెక్టర్ కె. నిఖిల, టిఎస్టీడీసీ ఎండీ రమేష్ నాయుడు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్ రావు నిథమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మిషెల్ జె ప్రాన్సిస్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శన





**మేడిగడ్డ, అక్షిత ప్రతినిధి :**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,జల వనరుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీ.ప్రకాష్ తదితరులతో కలిసి మేడిగడ్డ (లక్ష్మీ బ్యారేజ్) ప్రాజెక్ట్ ను పరిశీలించారు. కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంపై అధికార కాంగ్రెస్ నాయకులు విషం చిమ్ముతున్న నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు గాను బీఆర్ఎస్ మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శనకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్,లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు,రాజ్యసభలో తన సహచర సభ్యులు దీవకొండ దామోదర్ రావు,లోకసభ సభ్యులు మాలోతు కవిత, పసునూరి దయాకర్ తదితర ప్రముఖులతో కలిసి మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శించారు. అనంతరం అన్నారం (సరస్వతి బ్యారేజ్)వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు పాల్గొన్నారు.

## గృహజ్యోతి వినియోగదారులకు జీరో బిల్లులు

### కరెంట్ వినియోగదారులకు ఆసరా

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని వినోబా నగర్ లో



గృహజ్యోతి పథకంలో జీరో కరెంటు బిల్లులు వచ్చిన గృహ వినియోగదారులకు బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నూతన వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలలో భాగంగా నేటికి నాలుగు పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అన్ని ఎంపీ సీట్లను కైవసం చేసుకొని కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు.మున్సిపల్ కౌన్సిలర్ దేశి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అధిక ధరలతో నిరుపేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారని, సామాన్యుడి బ్రతికే భారంగా మారిందని అలాంటి తరుణంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను అమలు చేశారని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ స్కీమ్ లలో నాలుగింటిని ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ కోడిరెక్క ఇంద్ర కుమార్ కోడిరెక్క శౌరి, రెడ్యం నాగిరెడ్డి తిరుపతి రెడ్డి, విద్యుత్ ఎడిఇ కోడిరెక్క రవికుమార్, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఉపయుక్తం ...సినీనటుడు సుమన్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని సినీ నటుడు సుమన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ అకాడమీ కరాటే ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు కరాటే బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు అవుతుందని దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు, మహిళలు కరాటే నేర్చుకున్నట్లు తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ప్రాంతంలో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మహిళలకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరక దారుఢయానికి దోహదపడుతుందన్నారు. దీనివలన ధైర్యం పెరుగుతుందని, ఎంతటి సమస్య, ప్రమాదం వచ్చిన పరిష్కరించుకొనే ధైర్యం ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వయసుల వారు అందరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన పేద విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా కుల, మతాలకతీతంగా నడవాలని కులాల చిచ్చుపెట్టి ప్రజల్లో వైషమ్యాలను సృష్టించవద్దన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఇప్పటివరకు 800 సినిమాల్లో నటించానని తెలుగులో 100 సినిమాలు పూర్తి చేశానని చెప్పారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బి.సైదులు, కృష్ణ నాయక్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడితే సహించం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు పాల్పడితే వారు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హెచ్చరించారు. ఇంటర్ , టెన్త్ పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్.పిలతో నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, ఎస్.ఏ.ఎం.రిజ్వి, నదీమ్ అహ్మద్ తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడే ఏవిధమైన చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలో ఇంటర్ పరీక్షా పేపర్ లీకేజీకై ప్రయత్నించిన పలువురు అధ్యాపకులు, సిబ్బందిని గుర్తించి వారిని అరెస్టు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1521 పరీక్ష కేంద్రాలలో సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ పరీక్షా కేంద్రాల లోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేదించినట్టు స్పష్టం చేశారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల పరీక్షలను సజావుగా, పారదర్శకంగా,



సమర్థవంతంగా నిర్వహించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు ప్రణాళికా బద్దంగా పనిచేయాలని సూచించారు. ప్రతీ రోజు పరీక్షల పూర్తి అయిన అనంతరం జిల్లాలోని సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని, పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షల అనంతరం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని, ఈ పరీక్షల నిర్వహణకు కూడా ఇదే విధమైన నియమ నిబంధనలు పాటించాలని తెలియ చేశారు.

## ఉమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని ఆర్ డి ఓ కి వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా చైర్మన్ రాజేష్

### -కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు

**సిద్దిపేట,మార్చ్ 1, అక్షిత న్యూస్ :**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సిలైబర గ్రామం రాంపూర్ జిల్లాలో సుమేశ్ వయసు 17 సంవత్సరాలు దళిత విద్యార్థి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటంతో కూడిన బోర్డును దగ్గరలోని పార్కులో ఏర్పాటు చేసేందుకు వెళు తుండగా అన్యాయంగా కాల్చి చంపిన ఉత్తరప్రదేశ్ పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఉమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా చైర్మన్ రాజేష్ లిలోతియ మరియు తెలంగాణ స్టేట్ చైర్మన్ ప్రీతం గారి ఆదేశాల మేరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు తో కలిసి సిద్దిపేట ఆర్ డి ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దేశంలో భాజపా ప్రభుత్వ ఆగడాలు ఆగాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా కి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసం మహేందర్, వల్లకొండ రవీందర్, నరేష్ ,రాజు జయంత్, క్రాంతి, ....తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి(తొర్రూరు)**

తొర్రూరు మండలంలోని జగ్నా తండ వాసులు గోప సక్కు గార్ల కుమార్తె వివాహ మహోత్సవములో పరుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న మండల అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్ నాయకులు అచ్చిరెడ్డి గారు బాలకృష్ణ శ్రీనివాస్ కిషన్ యాదవ్ వెంకట్ రెడ్డి గారు సాయి మల్లు గారు మరియు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బచ్చన్నపేట మండల కేంద్రంలో మాది అమరులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఎంఎస్పి జిల్లా నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ వారి త్యాగాల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు కర్రె శ్రీనివాస్ మాదిగ చెప్పాల లక్ష్మయ్య .చెప్పాలా మల్లేశం. బండ సిద్దులు.కర్రె శ్రీను.పికిలి రవి. కొల్లూరి శ్రీకాంత్. రాగి చెట్టి ముత్తయ్య.చెప్పాలా సిద్ధిమల్లు. కొలూగూరి ప్రవీణ్ అల్వాల అజయ్ అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చలో మేడిగడ్డకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**చేర్యాల,మార్చి 01 అక్షిత ప్రతినిధి:**

కెసిఆర్ ప్రభుత్వ ఆయాయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ కట్టడాలపై, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణంలో వాస్తవాలను ప్రజలకు వివరించేందుకే, బిఆర్ఎస్ అధిష్టానం పార్టీ నాయకులకు చలో కాళేశ్వరం కు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగానే జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం చేర్యాల మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం మరియు పట్టణ అధ్యక్షులు ముచ్చల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చలో మేడిగడ్డకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు. మేడిగడ్డకు తరలిన వారిలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గూడూరు బాలరాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు పి ఎల్లారెడ్డి,రాష్ట్ర



నాయకులు ముత్యాల బాల నరసయ్య, గదరాజు చందు, మరియు పార్టీ సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, శివ గారి అంజయ్య, చింతల పరుశరాములు, గిరిధర్, పచ్చిమట్ల సిద్ధి రాములు,తాండ్ర సాగర్, శ్రీను రాము మరియు ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 2 మార్చి 2024 | పేజీలు : 8


**ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**



వార్త 5లో

# తాగునీటి ఇబ్బందులు తలెత్తొద్దు



- మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీరు పెట్టాలి
- ఉపాధి హామీ పథకం కింద వీలైనంత ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలి
- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వేసవి కారణంగా గ్రామాలు, పట్టణాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలుసూచనలను చేస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్లను పూర్తిగా ప్రత్యేక అధికారులు వారి నియంత్రణ లో ఉంచుకోవాలని, ప్రతి గ్రామానికి తాగు నీటి వనరులను గుర్తించాలని, పూర్తిగా క్లోరినేషన్ చేసిన తర్వాత మాత్రమే తాగునీటిని ప్రజలకు అందించాలని, ఎక్కడైనా పంపులు మరమత్తుకు వచ్చినట్లయితే మరమ్మతులు...మిగతా 2లో



## మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం: కలెక్టర్

వార్త 8లో



## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత...

వార్త 8లో



వార్త 3లో

## జీరో బిల్ తీసి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి

# అమరుల త్యాగం వెలకట్టలేనిది

- వర్గీకరణ సాధనే నిజమైన నివాళి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాదిగ అమర వీరుల త్యాగం వెలకట్టలేనిదని, జాతి యావత్తు అమరుల ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం ఎంఆర్ పిఎస్ జాతీయ కార్యాలయంలో జరిగిన మాదిగ అమర వీరుల సంస్మరణ సభనుద్దేశించి ప్రసంగించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధనే మాదిగ అమరులకు నిజమైన నివాళులన్నారు. మాదిగ అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ " జాతి అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా తప్ప మాదిగలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదన్నారు. అందుకే రాజీలేకుండా పోరాటం చేస్తున్నామని...మిగతా 2లో



వార్త 3లో

## 370 ఎంపీ స్థానాలను బీజేపీ గెలుస్తుంది



## ఖమ్మంలో అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

వార్త 8లో

# అమరుల త్యాగం వెలకట్టలేనిది

(మొదటి పేజీ తరువాయి)



అన్నారు. అయితే గత పాలకులు చేసిన మోసం, నిర్లక్ష్యం, ద్రోహం వల్లనే మాదిగ బిడ్డలు యుద్ధంలో నేలకొరిగారని అన్నారు. అమరవీరుల త్యాగాలు, వేలాది మంది కార్యకర్తల శ్రమ,లక్షలాది ప్రజలు పెట్టుకున్న నమ్మకం వల్ల ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రసుతం అంతిమ దశకు చేరుకుందని అన్నారు. సుప్రీం కోర్టులో జరిగిన విచారణ, అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపిన నేపథ్యంలో విజయ పిలుపు కోసమే మాదిగలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పింస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాదిగ అమరుల ఆశయ సాధన కోసం జాతి యావత్తు పునరంకితమై యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వీరులకు ఏనాడు మరణం ఉండదని, చరిత్రలో చిరస్మణీయులుగా చిరకాలంగా కీర్తించబడుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్ పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు రాగాటి సత్యం మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ కో ఆర్డినేటర్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నరసయ్య మాదిగ, ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టివి నరసింహారావు మాదిగ, అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎంఆర్ పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి బుర్ర బిక్షపతి మాదిగ, పూజలోల్ల రవి మాదిగ, ఇటిక శ్రీ కిషన్ మాదిగ, మునిరాతి అరుణ్ మాదిగ, విఎస్ రాజు మాదిగ,కుమ్మరి సత్యనారాయణ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ,బుర్రి సతీష్ మాదిగ,రామారపు శ్రీనివాస్ మాదిగ,తుమ్మల శివప్రసాద్ మాదిగ, చండేటి వేణుగోపాల్ మాదిగ,భూపతి సుజాత మాదిగ, సూరారం సుజాత మాదిగ, వలకొల్లు రేణుక మాదిగ, వలకొల్లు రామదాసు మాదిగ,గజ్జల రాజ శేఖర్ మాదిగ,కొప్పుల సాయికుమార్ మాదిగ, దేవేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు తలెత్తొద్దు



(మొదటి పేజీ తరువాయి)

చేయించాలని, నీరు వచ్చేందుకు అవకాశం ఉన్న బోర్లను మాత్రమే ఫ్లషింగ్ చేయాలని, కొత్త బోర్లు వేయవద్దని ఆదేశించారు. ప్రతి గ్రామానికి సవరించిన సూక్ష్మ ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. వేసవి కారణంగా మొక్కలు ఎండిపోయేందుకు అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పెట్టాలని, అదే విధంగా మొక్కల చుట్టూ బియ్యపు పొట్టు, మట్టితో కలిపి చెట్ల చుట్టూ వేస్తే తేమగా ఉండడానికి అవకాశం ఉందని, ప్రకృతి వనాలు, మొక్కలు ఎక్కువ ఉన్నచోట ఆ విధంగా చేయాలని, నర్సరీలు సరైన విధంగా నిర్వహించాలని, ప్రతి నర్సరీలో తప్పనిసరిగా మొక్కలకు ఎండ తగలకుండా నీడ వేయించాలని, క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద అన్ని గ్రామాలలో పనులను గుర్తించడమే కాకుండా, కూలీలు చేసే పనులను పెంచాలని, సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని ,ఫారం పాండ్స్ , చెరువుల పనులు గుర్తించినట్లయితే రాబోయే వర్షాకాలంలో నీరు నిల్వ ఉండేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకుగాను ప్రతి గ్రామానికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్లి శానిటేషన్ తో పాటు, తాగునీరు, మొక్కలకు నిరంతరం నీరు అందించడం, వీధిలైట్లు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.గ్రామాలలో పారిశు ధ్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలపై ఫోటోలను అప్లోడ్ చేయాలని. ప్రజాపాలనకు సంబంధించి అన్ని ఎంపిడిఓ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపా లిటీలతో పాటు అన్ని గ్రామపంచాయతీలలో ఆస్తిపన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలని, మార్చి చివరినాటికి నూటికి నూరు శాతం పన్ను వసూలు చేయాలని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇంకా వివరాలు పంపించాల్సిన గ్రామాలు తక్షణమే పంపించాలని, పట్టణ ప్రాంతాలలో ఈ పథకం కింద వీలైనంత ఎక్కువమంది చేతివృత్తుల దారులు ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.డిఆర్డిఓ నాగిరెడ్డి ,జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపి ఓ మురళి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఈ జూమ్ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# వార్డుల్లో సేవా కేంద్రాలు

## దరఖాస్తులను సరికి చర్యలు

## శాంతి కుమారి దిశా నిర్దేశం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం ప్రకటించిన మరో రెండు గ్యారెంటీలకు సంబంధించి ప్రజా పాలన దరఖాస్తులలో వివరాలను సరి చేసేందుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మునిసిపల్ వార్డులలో " సేవా కేంద్రాలను" ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్నారు.శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రజా పాలన సందర్భంగా లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులలో ఏదైనా కారణం చేత వివరాలు ఇవ్వని, ప్రత్యేకించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబరు, విద్యుత్ వినియోగదారు నంబరు ఇవ్వనట్లయితే ఇప్పుడు ఏర్పాటు చేసే సేవా కేంద్రాల ద్వారా సమాచారాన్ని సరిచేయాలని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేయని వారు ఇప్పుడు ఇవ్వవచ్చని చెప్పారు. ఇందుకుగాను అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సదరు సేవా కేంద్రాలలో ఒక డిటిపి ఆపరేటర్, ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి దరఖాస్తులలో తప్పులను సరిచేయాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏలాంటి లీకేజీ, మాల్ ప్రాక్టీస్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రానికి బయట ఉంచాలని,ఒకవేళ ఎక్కడైనా పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి వచ్చే అపోహలు,అవాస్తవాలపై తక్షణమే స్పందించేందుకు జిల్లా స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని,




జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీలు వీటి పై స్పందించి సరైన సమాచారం అందించాలని, ఇందుకుగాను సరైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అన్నారు. పరీక్షలపై జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు సమీక్షించాలని చెప్పారు.రాష్ట్ర డిజిపి రవి గుప్తా మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, మొబైల్ ఫోన్ల విషయంలో పోలీసు అధికారులు ఖచ్చితంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లను సెంటర్లలోకి అనుమతించవద్దని, అదేవిధంగా సమస్యాత్మక పరీక్ష కేంద్రాల విషయంలో మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడారు.కాగా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, డీఈఓ బిక్షపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.



# శభాష్ రజియా...

**ఏకకాలంలో మూడు ఉద్యోగాలు**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు నివాసి అయిన జాన్ పాషా కుమార్తె రజియా సుల్తానా ఆర్ అండ్ బి రిటైర్డ్ ఎంప్లాయ్ అయిన జాన్ పాషా కుమార్తె రజియా సుల్తానా చిన్నతనం నుండే చదువులో అత్యంత ప్రతిభ కనబరుస్తూ పాఠశాల, కళాశాలలో ప్రతిభ కనబరుస్తూ వచ్చారు. కేజీబీవీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూనే రజియా సుల్తానా పోటీ పరీక్షలు రాసారు. ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చరర్, పిజిటి, టీజీటీగా సోషల్ విభాగంలో ఎంపికైంది. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావటం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జీరో బిల్ తీసి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం/అక్షిత బ్యూరో :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో భాగంగా ఇటీవల సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కలు లాంఛనంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి మాసంలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి ఈ మార్చి మాసంలో జీరో బిల్లు చెల్లింపు రానుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా జీరో బిల్ తీసి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు తెలంగాణ ఎన్పీడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ విద్యుత్ ఎస్ఇ సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇక నుంచి 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు చెల్లించాల్సిన పనిలేదు సంతోషమేనా అని లబ్ధిదారుడు మాలి కృష్ణయ్య భార్య సావిత్రితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అనగా చాలా సంతోషమని మాలి సావిత్రి బదులిచ్చారు.

200 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగించే వారు ఈ నెల నుంచి కరెంటు బిల్లు చెల్లించాల్సిన పనిలేదని కరెంటు శాఖ వారు మీ ఇళ్లకు



వచ్చి జీరో బిల్లు అందజేస్తారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు వాళ్లు అడగరు పథకం ఎలా ఉంది సంతోషమేనా అని డిప్యూటీ సీఎం వేల్పుల ఉషను ప్రశ్నించగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. కృష్ణయ్య ఇంటికి సమీపంలోనే ఉన్న వేల్పుల సునీల్ ఇంటికి డిప్యూటీ సీఎం అధికారులతో కలిసి వెళ్లారు. సునీల్ భార్య ఉషకు జీరో బిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్ డిఇ రామారావు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



జన శబ్దం బచ్చన్నపేట న్యూస్ మార్చ్ 1

బచ్చన్నపేట మండల కేంద్రంలో మాది అమరులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఎంఎస్పి జిల్లా నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ వారి త్యాగాల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని అన్నారు ఈకార్యక్రమంలో మండల నాయకులు కర్రె శ్రీనివాస్ మాదిగ , చెప్పాల లక్ష్మయ్య, చెప్పాలా మల్లేశం, బండ సిద్ధులు, కర్రె శ్రీను, పికిలి రవి, కొల్లూరి శ్రీకాంత్, రాగి చెట్టి ముత్తయ్య, చెప్పాలా సిద్ధిమల్లు, కొలూగూరి ప్రవీణ్, అల్వాల అజయ్ , అనిల్ కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 370 ఎంపీ స్థానాలను బీజేపీ గెలుస్తుంది

### అయోధ్య రామమందిరం నిర్మాణం ప్రధానమంత్రి మోడీతో సాధ్యమైంది.

### లక్ష మెజార్టీతో బీజేపీ నల్గొండ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

### బీజేపీ విజయ సంకల్ప యాత్రలో పేర్కొన్న సంకినేని వెంకటేశ్వర్ రావు

సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

దేశవ్యాప్తంగా బీజేపీ 370 ఎంపీ స్థానాలను గెలుస్తుందని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ మూడోవసారి ప్రధానమంత్రి ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న బీజేపీ విజయ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా టీకాలు వేయించడం బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమైయిందన్నారు.



నేటికి దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం అందజేస్తున్నామని అన్నారు. 370 ఆర్టికల్ ను రద్దు చేసి దేశంలో ఉగ్రవాదం ను అణచివేయడం జరిగిం దన్నారు. త్రిబుల్ తలాక్ కు రద్దు చేసి ముస్లీం మహిళలకు మేలు చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడికి దక్కుతుందన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోడీతోనే సాధ్యమైందన్నారు. యూపీఏ పాలనలో భారతదేశం ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానంలో ఉన్నామని, నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడి 11వ స్థానం నుంచి 5వ స్థానంకు రావడం జరిగిందన్నారు. దేశం లో ఉన్న పేదలందరికి ఉచితంగా ఇళ్లు నిర్మాణం చేసి పేదలకు అందజేయాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉన్నాడని అన్నారు. రానున్న ఎం పీ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో నల్లగొండ బీజేపీ అభ్యర్థిని గెలిపించి, పార్లమెంటుకు పంపాలని ఆయన అన్నారు. అంతకుముందు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రముఖ్ నెల్లి శ్రీ ధర్ రెడ్డి,బీజేపీ కిసాన్ మోర్చ జాతీయ నాయకుడు గోలి మధుసూధన్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బండార్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, పార్లమెంటు కో- కన్వీనర్ తుక్కాని మన్మథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ?సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు : సీపీ

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగర పరిధిలో ట్రాఫిక్ ?సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరముందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. నగరంలో ట్రాఫిక్? పరిస్థితిపై పోలీస్ కమిషనర్ శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్? పరిస్థితులను వివరిస్తూ ట్రాఫిక్ అధికారులు పవర్?పాయింట్ ?ప్రజంటేషన్? ద్వారా పోలీస్ కమిషనర్ గారికి వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్? ఇబ్బందుల పరిష్కారానికి ట్రాఫిక్? క్రమబద్ధీకరణకు



చేపట్టాల్సిన చర్యలపై ట్రాఫిక్ అధికారులకు పోలీస్ కమిషనర్ దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక చర్యలకు ఉపక్రమిస్తే వాహనదారులకు కొంతమేర ఊరట కలుగుతుందనిఆ దిశగా అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వున్న ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయటంతో పాటు వాహనదారులకు ఇబ్బందిగా మారిన ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో వచ్చిన వేర్వేరు ప్రతిపాదనలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసుల సిఐ మోహన్ బాబు ఎస్సై రవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలే ఉపాధ్యాయులు అయిన వేళ....

### ఘనంగా సుపరిపాలన దినోత్సవం....

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి లో ఎంపీయూ పీఎస్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా బి. శ్రీకర్, ఎంఈవోగా కందారపు అనిష్ చారి, హెచ్ఎంగా జి. సంకీర్తన, ఉపాధ్యాయులుగా సృజన, సిరి, వర్షిత్, అశ్వత్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కేశవరావు, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి , విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు భారీగా ఎంపీ నిధులు

-201 పనులకు రూ.9.38 కోట్లు మంజూరు

-మొత్తం రూ.9.80 కోట్లకు ప్రతిపాదనలు

-బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి తన ఎంపీ నిధుల నుంచి మొత్తం 218 పనులకు రూ.9 కోట్ల 80 లక్షలకు ప్రతిపాదనలు పంపగా ఇప్పటి వరకు 201 పనులకు గాను రూ.9 కోట్ల 38 లక్షలు మంజూరైనట్లు బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తన పదవీ కాలంలో వంద శాతం ఎంపీ నిధులను సద్వినియోగం చేసుకున్నామని పేర్కొన్నారు. మంజూరైన ఎంపీ నిధులను సీసీ రోడ్లు కల్వర్టులు స్కూల్ హెల్త్ సెంటర్ అంగన్‌వాడీ భవనాల కాంపౌండ్ గోడల నిర్మాణానికి కరెంట్ పోల్స్ కొత్త లైన్ల ఏర్పాటుకు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ మొత్తం నిధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19 పనుల కోసం రూ.79 లక్షల 50 వేలు , ఖమ్మం జిల్లాకు రూ.4 కోట్ల 14లక్షల,60వేలు కేటాయించినట్లు నామ పేర్కొన్నారు. పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు బడుగు బలహీన వర్గాలు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని అన్ని వర్గాల వారికి ఎంపీ నిధులు కేటాయించినట్లు చెప్పారు. మధిరలో ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 20 లక్షలు జిలుగుమాడు జడ్పీ స్కూలు కాంపౌండ్ వాల్‌కు, మాటూరుపేటలో పిహెచ్‌సీ అంగన్‌వాడీ సెంటర్‌లకు కాంపౌండ్ వాల్‌కు అశ్వారావుపేటలో రైతుల కోసం కల్వర్టు నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. రఘునాథపాలెం మండలం జీకే బంజర గ్రామ పంచాయతీ భవనం దుబ్బతండలో ఎంపిపిఎస్ స్కూలు కాంపౌండ్ వాల్‌కు, చింతగుర్తి హెల్త్ సబ్ సెంటర్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. ఖమ్మం ఖిల్లా ఏరియాలో సీసీ రోడ్లు కల్వర్టుల నిర్మాణానికి రూ.28 లక్షలు కేటాయించామన్నారు. తల్లాడ మండలం రామానుజవరంలో ఓపెన్ జిమ్ చిల్డ్రన్ పార్క్ కోసం రూ. 10 లక్షలు మంజూరు చేశామని నామ వివరించారు. సింగరేణి మండలం గాదెపాడు రఘునాథపాలెం మండలం రేగుల చెలక బోనకల్ మండలం రావినూతల ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామాల్లో కరెంట్‌పోల్స్ కొత్త లైన్ల ఏర్పాటు కోసం రూ. 15 లక్షలు మంజూరు చేసినట్లు నామ వెల్లడి%శీ%చారు. మధిర మండలం ఆత్కూరు సిరిపురం మాటూరుపేట కూసుమంచి మండలం లోక్యతండా కొత్తతండా మంగళితండా పోచారం గంగబండతండా లింగారం తండా పెరికశింగారం జుజ్జులరావుపేట ఎర్రగడ్డతండా కంసాలి తండా వైరా మండలం గొల్లపూడి పాలడుగు దాచాపురం ఖానాపురం రెబ్బవరం తాటిపూడి నేలకొండపల్లి మండలం చెర్వుమాదారం కోరట్లగూడెం గ్రామాలకు ఎంపీ నిధులు మంజూరు చేశామన్నారు. అలాగే బోనకల్ మండలం ముష్టికుంట్ల బ్రాహ్మణపల్లి రావినూతల మోటమర్రి ఆళ్లపాడు చొప్పకట్లపాలెం లక్ష్మీపురం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గంధసిరి బాణాపురం వేంసూరు మండలం కంద్రుగట్లమల్లెల కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం చింతకాని మండలం ప్రొద్దుటూరు లచ్చగూడెం బస్వాపురం తిమ్మినేనిపాలెం రఘునాథపాలెం మండలం జీకే బంజర, రఘునాథపాలెం చింతగుర్తి రేగుల చెలక ఖమ్మం రూరల్ మండలం కొండాపురం ముత్తగూడెం ఎంవీపాలెం సింగరేణి మండలం దుబ్బతండ గాదెపాడు ఎర్రుపాలెం మండలం ఇనగాలి నర్సింహాపురం తల్లాడ మండలం మల్లారం నారాయణపురం, రామానుజవరం ఖమ్మం కార్పొరేషన్‌లో 14,3,34,,38 డివిజన్లకు తాజాగా ఎంపీ నిధులు కేటాయించినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ పనులకు త్వరలోనే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అక్కచెల్లెలు...

## ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ ఒకేసారి మరో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కొన్నె గ్రామ వాసి ఉమ్మెంతల దివ్య....

## అభినందించిన పలువురు ప్రముఖులు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఫలితాలలో బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన ఉమ్మెంతల దివ్య భర్త మధుసూధన్ రెడ్డి జే యల్, పిజిటి, టిజిటి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఒక వైపు జనగామ మండలం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తించుకుంటూ ఈ విధంగా ఫలితాలు సాధించడం చాలా గొప్ప విషయం అంటూ పలువురు గ్రామస్థులు అభినందించడం జరిగింది. అంతే కాకుండా ఈ ఫలితాల్లో దివ్య గారి సోదరి వంటేరు వకుల భర్త వంటేరు సంపత్ రెడ్డి జగదేవ్ పూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన వారు కూడా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాదిచడం వీరి పట్టుదలకు నిదర్శనం అని కొనియాడారు. ఈ సందర్భంగా వీరి తల్లితండ్రులు పడమటి కేశ్వాపూర్ గ్రామానికి చెందిన నిమ్మ సక్కుబాయి ఈదిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.



# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఓటు పై అవగాహన సదస్సు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి కమరతపు భానుచందర్ వారి ఆదేశాల మేరకు పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఓటు పై అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ తాహశీల్దార్ సిహెచ్ స్వామి ఎలక్షన్ ఇన్చార్జి మోహన్ రావు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్ నమోదుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫోన్లో యాప్ ద్వారా ఓటరు గైడ్ సర్చ్ యువర్ నేమ్ ఇన్ ద ఓటర్ లిస్ట్ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో ఫారం 6 బి ఫారం 8 ఫారం 7 గురించి వివరించి ఆన్లైన్ ద్వారానే మీ ఓటు అప్లై చేసుకోవచ్చని మరియు తమ ఓటుని దుర్వినియోగం చేసుకోకుండా సరైన రీతిలో ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం అనంతరం ఓటు ప్రతిజ్ఞ చేసి ఓటు అవేర్నెస్ పోస్టర్ను ప్రారంభించి మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ శ్రీ రామ కుమారస్వామి మార్జియాన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన కళాశాల యజమాన్యానికి జాగృతి యూత్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పతాంజలి యోగా గురు వెంకటేష్ ముదిరాజ్ కు వెండి కప్పు బహుకరణ : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డివిజన్ గుల్మోహర్ పార్క్ కాలనీ లో గుల్మోహర్ పార్కులో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు పతాంజలి ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని యోగ గురూజీ గారెల వెంకటేష్ ముదిరాజ్ నిర్వహిస్తున్నారు. గుల్మోహర్ పార్క్ కాలనీ శిక్షకులు మరియు నేతాజీ నగర్ కాలనీలోని శిక్షకులు ఆయన ఆధ్వర్యంలో యోగా నేర్చుకుని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉన్నామని చెబుతూ ఈ ఉచిత యోగా శిబిరం ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శిక్షకులు అందరూ కలిసి తమ యోగా గురూజీని వెండి కప్పు అందించి తమ గురుదక్షిణను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ యోగా గురువులు నూనె సురేందర్ జి మరియు గారెల వెంకటేష్ ముదిరాజ్ లకు అభినందనలు తెలియజేశారు. రెండు కాలనీలోని ప్రజలు ఈ పతాంజలి ఉచిత యోగా శిబిరాన్ని ఉపయోగించుకొని ప్రతిరోజు యోగా కార్యక్రమాలు చేసి ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. యోగా చేయడం వల్ల యవ్వనంగా ఉండటమే కాకుండా ఆయుష్షు కూడా పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ వెంకటేశ్వర్లు సీనియర్ శిక్షకులు లక్ష్మీ మాత, మురళి, రవి, శిల్పా, కించంద్, శ్రీహరి, విజయ్, శివకుమార్, ,విజయ్, మురళీకృష్ణ శిక్షకులు మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొని యోగా గురువులకు అభినందనలు తెలియజేశారు.



# ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుంది

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి**





తుంగతుర్తి మండలంలోని రావులపల్లి%ఇ% రోడ్ తండాలో శుక్రవారం నాడు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ జరిగినట్లు కే.వి.కే – గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త అండ్ హేడ్ ఇంఛార్జి డి . నరేష్ తెలిపారు, ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు మరియు క్రిమిసంహారిక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని అన్నారు. కావున రైతులు సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందని తెలియజేశారు. కే.వి.కే లో ప్రకృతి వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు.కే.వి .కే శాస్త్రవేత్త ఎ.కిరణ్ మాట్లాడుతూ సహజ వ్యవసాయంలో పాటించ వలసిన పద్దతులు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం లాభాల గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా రైతులకు రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం ను చాలా వరకు తగ్గించుకోవచ్చు నని తెలియజేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు మరియు నెలసారం పెరుగుతుందన్నారు, పచ్చి రొట్టె ఎరువులు యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు.కే. వి.కే.శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో కూరగాయల పెంపకం, వేసవి లో వేసుకోవాల్సిన పంటలు గురించి తెలిపారు.కే.వి.కే శాస్త్రవేత్త డి. ఆదర్శ్ సమగ్ర సస్యరక్షణలో భాగంగా జిగురు అట్టలు, లింగాకర్షణ బుట్టలు మరియు దీపపు ఎరలు గురించి తెలిపారు. వివిధ రకాల కషాయాల ద్రావణుల తయారీ విధానం మరియు వాడకంను తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ప్రవంతి తుంగతుర్తి మండల ఉద్యాన అధికారిని మాట్లాడుతూ ఉద్యాన విభాగం సబ్సిడీ సంబంధించి మరియు ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి మామిడి తోటల్లో యజమాన్య పద్ధతులను వివరించారు. సిహేచ్. శ్రీజన వ్యవసాయ విస్తరణ అధికారిని ప్రస్తుతం వరిలో తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతుల గురించి వివరించారు కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్, %ఎష్ట్ర%. నరేష్,డి ఆదర్శ్, ఎ.కిరణ్. వి.ప్రవంతి, తుంగతుర్తి మండల ఉద్యాన అధికారిని మరియు సిహేచ్. శ్రీజన వ్యవసాయ విస్తరణ అధికారిని మరియు 45 రైతులు తదితరలు పాల్గొన్నారు.

# మేడిగడ్డకు బృందంకు పెంబర్తి వద్ద ఘనస్వాగతం






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలనువివరించేందుకే బీఆర్ఎస్ సిద్ధమైంది. శుక్రవారం హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, శాసన మండలి, పార్లమెంట్ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డకు బయల్దేరారు. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖద్వారం అయినా పెంబర్తి వద్ద ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మేడిగడ్డను సందర్శించే బృందంకు ఘనస్వాగతం పలికారు..జై తెలంగాణ..జై కెసిఆర్..జై కేటీఆర్..జై పల్లా అనే నినాదా లతో హోరెత్తించారు..

**ఎమ్మెల్యే పల్లా :**

చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వాస్తవాలను తెలియచేసేందుకు ఇవాళ తెలంగాణ భవన్ నుంచి మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బృందం మేడిగడ్డకు తరలివెళ్లడం జరుగుతుంది..మేడిగడ్డ పరిశీలన తర్వాత అన్నారం బరాజీని పరిశీలించినతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరుగుతుంది.. మేడిగడ్డ బరాజ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తాం... ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు పంపిణీ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం అజయ్ తండ గ్రామంలో గల మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పౌర దినోత్సవ సందర్భంగా అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది ప్రపంచ పౌర దినోత్సవాన్ని ఉద్దేశించి గుగ్గిళ్ళ దివ్యమూర్తి చక్కటి సందేశం అందించారు కమిటీ వారు మాట్లాడుతూ విద్యాభివృద్దే మా ధ్యేయం అని తెలియజేస్తూ పలు సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే శ్రీదేవి ఉపాధ్యాయులు భూక్య నాగేశ్వరరావు విద్యా వాలంటీరు సల్మా అభిమాన సంఘం కమిటీ సభ్యులు సిద్దెల గురునాథం ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు బొమ్మ సత్యనారాయణ అభిమాన సంఘ కమిటీ సభ్యులు బానోత్ శంకర్ నాయక్ వల్లంకొండ ప్రభుదాస్ జడ కోటేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

## –జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్

**చేర్యాల,మార్చి 01 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూఎమ్మార్పీఎస్ ఉద్యమం న్యాయమైన ఉద్యమంగా గత30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఇప్పటికీ ఎక్కడ అన్యాయం జరుగుతే అక్కడ ముందుండి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని, ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ జరిగితే అందరికీ న్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. ఎంతోమంది మాదిగల జాతి కోసం ప్రాణత్యాగం చేశారని వారి గుర్తుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా ఇరుముడి గ్రామంలో 15 మందితో స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని,మార్చి 1న అమరవీరుల దినోత్సవం గా జరుపుకుంటూ అమరుల ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ మాజీ డైరెక్టర్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కర్రోల్ల ఎలీషా, భూమిగారి దామోదర్, చుంచు యాదగిరి,ఎర్రోళ్ల రమేష్,పంగ సిద్దులు,సుంచు నర్సింలు, భూమిగారి బిక్షపతి, పాకాల అనిల్, భూమిగారి విష్ణు,చుంచు తిరుపతి, భూమిగారి విజయ్,పోతుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత విద్యుత్ పథకం ప్రారంబించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల్లో భాగంగా రాష్ట్ర దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్లో ఉచిత విద్యుత్ బిల్ జీరో బిల్ తీసి పథకాన్ని ప్రారంభించారు ఇటీవల రాష్ట్రంలో జరిగిన శాసనసభ సాధరన ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు సంక్షేమ గ్యారెంటీలు పథకాలు ప్రకటించిన విషయం విధితమే అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ నిధులు పెంపు గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు ప్రారంభించిన విషయం తెలిసిందే ఇప్పుడు ఉచిత విద్యుత్ 200 లోపు యూనిట్లు వాడుకుంటున్న దారిద్రరేఖకు దిగువన ఉన్నటువంటి లబ్ధిదారులకు మంత్రి సురేఖ జీరో బిల్డిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జె. యస్.బ్రదర్స్ ఆటోమోబైల్ ఎలక్ట్రిషన్ బ్యాటటి వర్క్ షాప్ ప్రారంభోత్సవం

## బిషప్ దుర్గం ప్రభాకర్.సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి**

శుక్రవారం సూర్యాపేట పట్టణ కేంద్రలోని జాతీయ రహదారి క్రొత్త మార్కెట్ రోడ్డు ఎదురుగా స్వరాజ్ సర్వీస్ ప్రక్కన పొప్రేటర్ పేరాపాక సైదులు జె. యస్. బ్రదర్స్ ఆటో మొబైల్ %ఽ% ఎలక్ట్రిషన్ బ్యాటటి వర్క్ షాప్ ను గార్లపాటి సుధీర్ రెడ్డి ,అశోక్ మరియు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రారంభించినారు. సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్ ప్రార్ధన చేయగా,పాస్టర్స్ పెలోషిప్ గౌరవ సలహాదారులు, డబ్ల్యూ. యం. ఇ. ఆంధ్రప్రదేశ్ %ఽ% తెలంగాణ డైరెక్టర్ రెవ. డా. పి. జాన్ మార్కు ఆశీర్వాదం ఇచ్చారు. గౌరవ సలహా దారులు రెవ.హాజర్య, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ వారికీ వారి కుటుంబానికి ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ కన్వీనర్ వి.పిలిఫ్,చివ్వేంల మండలం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్,రెవ. డా. పంది మార్క్,కొమ్ము హొసన్నా,రెవ.పేరెల్లి కోర్నెలి పాల్ , పాస్టర్ దాసరి జానయ్య, వల్లపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ లో ఎంప్లాయ్ మెంట్ కార్డుల జారీ.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.




**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్, కోదాడ నియోజక వర్గాల నిరుద్యోగ యువతి యువకులకు ప్రతినెల మొదటి వారం బుధ,గురు,శుక్ర, వారాలలో హుజూర్నగర్ ఆర్డిఓ ఆఫీస్ యందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారికి స్పెషల్ డ్రైవ్ లో కొత్త ఎంప్లాయిమెంట్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంప్లాయిమెంట్ కార్డుల కొరకు కావాల్సిన విద్యా అర్హత ఒరిజినల్ సర్టిఫికెట్స్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, ఫోటో తీసుకొని ఆర్డిఓ ఆఫీస్ యందు బుధవారం, గురువారం అలాగే శుక్రవారాల్లో హాజరు కాగలరని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్సైట్ లో కూడా నమోదు చేసుకో వచ్చునని ఇతర వివరాల కొరకు 9030206741 నంబర్ కు సంప్రదించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం...

## ఎంపిటిసి2 అలువాల రాధాఎల్లయ్య....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధ్యం అని ఎంపిటిసి2 అలవాల రాధాఎల్లయ్య అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో బీడీ కాలనీలో అండర్ డ్రైనేజ్ మోరి పనులను ఎంపిటిసి రాధాఎల్లయ్య ఎంపీడీవో రఘురామకృష్ణలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రాధాఎల్లయ్య మాట్లాడుతూ డిసిసి జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో మాజీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులతో అండర్ డ్రైనేజ్ కోసం ఐదు(5) లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగానే ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా నాలుగు గ్యారెంటీ పథకాలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వమని నిరూపించిందని అన్నారు. రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్,జంగిటి విద్యనాద్, మాసాపేట రవీందర్ రెడ్డి, దేవరకొండ రమేష్,గోలి బుచ్చిరాజు, అల్వాల నరసింహారావు, అవదుత శీనువాసు, దాచేపల్లి నర్సింగరావు, కాంట్రాక్టర్ దిడిగా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ నియామకాలు స్థానిక గిరిజన అభ్యర్థులకే కల్పించాలి

## -తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వీరు నాయక్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ నియామకాలు స్థానిక గిరిజన అభ్యర్థులకే కల్పించాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. నిన్న మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ధ్రువీకరించిన ఉపాధ్యాయ పోస్టులను ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ద్వారా స్థానిక గిరిజన అభ్యర్థులచే నియామకాలు జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవో 3 పై సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లో భాగంగా 50% కు మించి ఈ ప్రాంతంలో రిజర్వేషన్ ఏ విధంగా కల్పిస్తున్నారు.అనే అంశంపై ఇది ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఈ ప్రాంతంలో సరైన సదుపాయాలు లేకపోవడం ముఖ్యంగా విద్యా అనేది అందుబాటులో లేకపోవడం వలన భారత రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ ప్రకారం ఆ ప్రాంతంలో వంద శాతం నియామకాలు పదోన్నతులు ఆ ప్రాంత స్థానిక గిరిజనులకే కల్పించడం జరుగుతుంది అని గత రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలు చేయడం జరిగింది.

# కేపిహెచ్బి కాలనీ లో ఎస్ఓటి పోలీసుల దాడి గంజాయి స్వాధీనం...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :**




గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు పట్టుకొని వారి వద్ద నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు ఇచ్చిన కచ్చితమైన సమాచారం మేరకు మేడ్చల్ ఎస్ఓటి టీమ్ కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ వేదా హాస్టల్ లో ఉంటున్న నందిగామ సాయి తేజ (పాత నేరస్థుడు) కొత్తపల్లి నాగ శ్రీనివాస్ అనే ఇద్దరు యువకులను పట్టుకుని వారు ఉంట్టున్న రూం నంబర్ 301 నుండి అమ్మకానికి సిందం చేసిన 750 గ్రాముల గంజాయి నీ స్వాధీనం చేసుకున్నారు. ఈమెరాకు కేసును కేపిహెచ్బి కాలనీ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరిగేషన్ డీఈఈపై చర్యలు తీసుకోవాలంటూ జర్నలిస్టుల నిరసన

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి...**



జర్నలిస్టులను దూషించి, వారిపై దాడులకు ప్రేరేపించిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్యపై చర్యలు తీసుకోవాలంటూ డీజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీజేఎఫ్ నాయకులు ఓరుగంటి శ్రీనివాస్, ఎల్లయ్యలు మాట్లాడుతూ వర్ధమానుకోట శివారులోని పెద్దిన్ చెరువు నీటిని కాంట్రాక్టర్ చేపలు పట్టేందుకు వృథా చేస్తున్నాడని రైతులు ఫిర్యాదు చేయగా చెరువు పరిశీలనకు వచ్చిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య విచారణ పూర్తికాకుండానే కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నాడని తెలిపారు. ఈ విషయమై ప్రశ్నించిన విలేకరులపై డీఈఈ దురుసుగా ప్రవర్తించి దూషించడం హేయమైన చర్యని అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి. మజీద్, ఇరుగు సైదులు, ఆకారపు ఎల్లయ్య, గుండగాని రాము, దస్తగిరి, తడకమళ్ళ రమేష్, పాల్గొన్నారు.

# సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఉద్యోగులకు కనీస వేతనం నెలకు 21వేలు ఇవ్వాలి..నెమ్మాది వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణం లోని పబ్లిక్ క్లబ్ ఉద్యోగులూ ఏండ్ల తరబడి పని చేస్తున్న పబ్లిక్ క్లబ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయక పోవడం అన్యాయమనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం నాడు పబ్లిక్ క్లబ్ ఉద్యోగుల సీఐటీయూ అనుబంధంగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రిజిస్టర్ సర్టిఫికేట్ ను ఉద్యోగులకు సీఐటీయూ జిల్లా కార్యాలయం సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం రాంబాబు తో కలసి అందజేశారు.ఈ సంధర్బంగా నెమ్మాది మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పబ్లిక్ క్లబ్ ఉద్యోగులకు రెండు సంవత్సరాల కోక సారి వేతన సవరణ చేయాల్సి ఉందనీ కానీపబ్లిక్ క్లబ్ కమిటి యాజమాన్యం కార్మికుల వేతనాలు పెంచాలని ఆలోచన రాక పోవడం అన్యాయం అన్నారు.. క్లబ్ లో స్వీపర్ దగ్గర నుండి అటెండర్, వాచ్ మన్, స్కా, ఎలక్ట్రీషియన్, దోబి, తోటమాలి వరకు ఏండ్ల తరబడి 15వేలు వేతనాలు లోపు మాత్రమే ఇస్తున్నారని ఇంటి అద్దె, పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలు చూస్తే ఇచ్చే జీతాలు ఏ మూలకు కూడా సరిపోవని అయన అవేదన వ్యక్తం చేశారు... ఉదయం నుండీ రాత్రీ వరకు కాల పరిమితి లేకుండా పని చేస్తున్నారని,అలాంటప్పుడు పనికి తగ్గ ఇవ్వాలి కదా అని ఆయన




ప్రశ్నించారు.ఇప్పటికైన పబ్లిక్ క్లబ్ యాజమాన్యం ఆలోచించి మార్చి నెలలో నూతన వేతన సవరణ ఒప్పందం చేయాలనీ నెమ్మాది కోరారు.క్లబ్ లో పని చెసే ఉద్యోగునికి కేటగిరీ వైజ్ గా నెలకు 21 వేలు వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, స%శీ%వత్సరానికి రెండు జతల బట్టలు, పండగ అలవెన్సులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ నెమ్మాది కోరారు..ఈ సమావేశం లో యూనియన్ నాయకులు ముత్తయ్య, రవి, ప్రసాద్, నర్సయ్య, సైదులు జానయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ధి కోదాడ నియోజకవర్గ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నికలు

**పెయింటర్స్ రంగుల వలె తమ జీవితాన్ని సరిదిద్దుకోవాలి**

**ఐ ఎన్ టి యు సి ప్రాంతీయ అధ్యక్షులు పారాసీతయ్య**





**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ నియోజకవర్గ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన ఎన్నికలు ఈరోజు పారా సీతయ్య నివాసంలో జరిగాయి ముఖ్య అతిథి ఐఎన్టీయూసీ ప్రాంతీయ అధ్యక్షులు పార సీతయ్య సమక్షంలో అధ్యక్షులుగా మేకల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా కమల్లా రవి కిరణ్ ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా పారా సీతయ్య మాట్లాడుతూ పెయింటర్స్ చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఒక ఇంటిని రంగులతో ఏ విధంగా తీర్చిదిద్దుతారో అదేవిధంగా తమ కుటుంబాన్ని తీర్చిదిద్దుకోవాలని వారన్నారు ప్రభుత్వ సంక్షేమాలు అర్హులకు అందే విధంగా తప్పకుండా సహకరిస్తానన్నారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అమ రబోయిన కనకారావు మాదాసు వెంకటేష్ కోశాధికారి అమరబోయిన హనుమంతరావు ఉపతల నాగరాజు సహాయ కార్యదర్శి ఆవుల రవి ఆలేటి చక్రవర్తి ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు భీమ్ శెట్టి వెంకటేశ్వర్లు సైదా నాయక్ వెంకట్రావు యాకూబ్ దాసు ఐ ఎన్ టి యు సి నియోజకవర్గం అధ్యక్షులు కాసర శ్రీనివాస్ పీరు సాహెబ్ చింతల మధు కాళిదాస్ స్వామి కే ప్రభు సంకినేని అశోక్ పాంపాటి సురేష్ ఆలేటి మురళి నగేష్ ఇటుకల యేసు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి నుండి జనగామ వరకు బస్సు యాత్ర , భారీ బైకు ర్యాలీ.....

**జనగామలో బిజెపి విజయ సంకల్ప సభ....**

**పాలుగోన్నా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు..**

**మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్,మాజీ ఎంపీ బూర నర్సయ గౌడ్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా లో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ తలపెట్టిన విజయశంకల్ప యాత్ర సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధి గా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అలాగే మాజీ ఎంపీ బూర నర్సయ గౌడ్, ముఖ్య అతిధులు గా హాజరు అయ్యారు.ఈటల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలు, అభివృద్ధి పనుల గురించి సభ ను ఉద్దేశించి వివరించారు. మరో వైపు మాజీ సీఎం కెసిఆర్ పై విరుచుకోపడ్డారు, కెసిఆర్ కుటుంబ పాలన ను చూసి ప్రజలు విరక్తి చెంది మొన్న జరిగిన ఎన్నికలలో గట్టిగ బుద్ధి చెప్పారని అన్నారు. అలాగే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గెలిచిన మరుసటి రోజు నుంచే 4000 పెన్షన్ ఇస్తారని హామీ ఇచ్చారని, ఇప్పటికి 3 నెలలు గడిచినా ఇవ్వకుండా మోసం చేసాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రాష్ట్రానికి వస్తున్నప్పుడు రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రులు కేంద్రాన్ని బదనము చేస్తూ అన్ని మేమే చేస్తున్నామని గత ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్పలు చెప్పినప్పటికీ ప్రజలు గ్రహించి ఇంటికి పంపించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే కేంద్ర ప్రభుత్వ నిధులే, రైతు వేదికలు, స్మశాన వాటికలు, వన నర్సరీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నప్పటికీ, గత రాష్ట్ర ముఖ్యమంత్రి బొమ్మలు పెట్టుకుని తెలంగాణలో ఫోజులిచ్చాడు. తెలుగుదేశం పార్టీ హాయంలో రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చాడని అప్పటి టిడిపి నాయకులు చెప్పేవారు ఇప్పుడు కెసిఆర్ తెలంగాణలో రైతుబంధు ఇస్తున్న, కల్యాణ లక్ష్మి , ఇస్తున్న అని చెప్తాడు. కానీ మోడీ ఎప్పుడు ఎక్కడ నేను ఈ పథకం ఇస్తున్న అన్న దాఖలాలు లేవు దేశ ప్రజలంతా నా కుటుంబమే నా ప్రజలు నాకు సేవ చేసే భాగ్యం కల్పించారు అని చెప్పే నరేంద్ర మోడీ...




బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...

ఉమ్మడి వరంగల్ జిల్లా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి. బిజెపి శ్రేణులతో కలిసి చేర్యాల మీదుగా బచ్చన్నపేట వరకు విజయ సంకల్ప యాత్ర కొనసాగింది. బచ్చన్నపేట మండల కేంద్రానికి రాగానే మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు పాత బస్టాండ్ నుండి ప్రధాన చౌరస్తా గుండె జనగామ వరకు బిజెపి యువ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి మాజీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి నర్మెట తరిగొప్పుల బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నాలుగు మండలాల బిజెపి యువమోర్చా నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిఐ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మట్టేవాడ పోలీస్ స్టేషన్ సీఐగా ,నూతనంగా విధులు చేపట్టిన తుమ్మ గోపి సీఐ ని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమద్ గద్దల శివప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు క్రాంతి సింగారపు రమేష్ పవన్, అశోక్ ,రాజు వెంకటేష్ లు పాల్గోన్నారు.



# మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం: కలెక్టర్

పల్స్ పోలియో పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...

**జనగామ అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం రోజున జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మార్చి 3 తారీకున జరిగే పల్స్ పోలియో వాల్ పోస్టర్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల వరకు పుట్టిన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ, రైల్వే స్టేషన్లో, ఆర్టీసీ బస్టాండ్లలో, గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద పోలియో సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెండు పోలియో చుక్కలు వేసుకోండి పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దండి...

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణ కేంద్రానికి చెందిన నూక విమల చిన్న ప్రేగు కాన్సర్ తో అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం స్థానిక నాయకులు ద్వారా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకు రాగా హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ కోసం రూ. 2లక్షల10వేల ఎల్‌వోసి మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని కొమ్మూరి నివాసంలో శుక్రవారం రూ. 2 లక్షల10వేల ఎల్‌ఓసి కాపీని బాధితుని సోదరు డు నూక అమర్ నాథ్ కు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. నిరుపేదలమైన మాకు గుండె ఆపరేషన్ కోసం 2లక్షల 10వేల ఎల్‌ఓసి మంజూరు చేశారని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉం టామని బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు...

# ఖమ్మంలో అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని కస్బా బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభోత్సవ వేడుకను శుక్రవారం నిర్వహించగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం డిప్యూటీ మేయర్ షేక్ ఫాతిమా జోహరా కార్పొరేటర్ కమర్తపు మురళి తో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏర్పాటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాదరణ పొందాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముక్తార్ యజమాని చంద్రశేఖం పాల్గోన్నారు.



# ఎంపీ వద్దిరాజు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి లంచ్





**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి :**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ.రామారావు, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి,బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులతో కలిసి భూపాలపల్లిలో లంచ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శనకు వెడుతూ మార్గమధ్యంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆహ్వానం మేరకు భూపాలపల్లిలో కొద్దిసేపు ఆగి లంచ్ చేశారు.

# జంక్షన్‌లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## కలెక్టర్/బల్దియా ఇంచార్జ్ కమిషనర్ పి. ప్రావిణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జంక్షన్ లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్,బల్దియా ఇంచార్జ్ కమిషనర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో బల్దియా,కుడా ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జీహెచ్ఎంసి డి సి ఎఫ్ కృష్ణ తో కలిసి పాల్గొని మహా నగర వ్యాప్తంగా పచ్చదనం సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లా్డుతూ నగరంలో 9 జంక్షన్ లను,2 పార్కుల పునరుద్ధరణ తో పాటు నగరం లో పచ్చదనం పెంచడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను (డిపిఆర్) వెంటనే సిద్ధం చేయాలని, ప్రస్తుతం హన్మకొండ బాలసముద్రం లో గల పార్క్ ను అభివృద్ధి చేసి చిల్డ్రన్స్ పార్క్ గా తీర్చిదిద్దడంతో పాటు వరంగల్ ఎం జీ ఎం ఆసుపత్రి యందు సందర్శకుల ఆహ్లాదం వాతావరణం కల్పించుటకు గ్రీనరి ఏర్పాటు చేయాలన్నారు. నగరం లో రోడ్డు కు ఇరువైపులా, సెంట్రల్ మిడియన్ లలో మొక్కలు నాటడం తో పాటు జంక్షన్ లలో థీమ్డ్ బేస్ నిర్మాణాల ఏర్పాటు చేసి నగర సుందరీకరణ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర , హెచ్ ఓ రమేష్ ఈ ఈ లు రాజయ్య, శ్రీనివాస్ కూడా ఈ ఈ భీమ్ రావు తో పాటు స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని మొరిపిరాల గ్రామంలో శు క్రవారం రోజు ఉదయం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిటుకూరి మల్లేష్ లలిత కుమారుడు హరీష్ కుమార్ – రాధిక వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మొరిపిరాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చేగూరి మల్లేష్, సీనియర్ నాయకులు అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, పెద్దగోని ఎల్లాగౌడ్, బోరిగం భాస్కర్, జోగు శ్రీను, వేల్పుల వెంకన్న, వెలిశాల సైదులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

